తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

సోమవారం

9 డిసెంబర్ 2024

సంపుటి : 02

సంచిక : 173

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna




## నేటి నుంచి అసెంబ్లీ

ఒక్కరోజే..మళ్ళీ 16 నుంచి కొనసాగింపు

-హైదరాబాద్

రాష్ట్ర శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభంకానున్నాయి. కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సోనియాగాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి, యూపీఏ చైర్‌పర్సన్‌గా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చినందుకు ధన్యవాద -మిగతా 3 లో



# ఎయిర్ షో.. అదరహో

- ఆకట్టుకున్న వాయుసేన విన్యాసాలు
- స్వయంగా వీక్షించిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు
- కట్టిపడేసిన సాంస్కృతిక కళా ప్రదర్శనలు
- ఉర్రూతలూగించిన బతుకమ్మ పాటలు..కోలాటాలు
- ట్యాంక్‌బండ్‌పై సందే సందడే సందడి
- వైభవంగా ప్రజాపాలన ఏడాది విజయోత్సవాల వేడుకలు

రాహుల్ సిప్లిగంజ్ ధూంధాం



తరంగాలు –హైదరాబాద్

ఇసుకేస్తే రాలనంత జనంతో ఆదివారం సంధ్యాసమయంలో ట్యాంక్‌బండ్ కిటకిటలాడిపోయింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలన విజయోత్సవాల ముగింపు వేడుకల సందర్భంగా ఇండియన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అజరు నేతృత్వంలో 9 సూర్యకిరణ్ విమానాలతో నిర్వహించిన ఎయిర్‌షో అదరహో -మిగతా 3 లో



## కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

ధరణి కోసం కొత్త యాప్

ఈనెల ఒకటి నుంచి ఎన్ఐసీకి పోర్టల్ నిర్వహణ బాధ్యతలు

గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరిస్తాం

రోల్ మోడల్‌గా ఆర్వోఆర్ చట్టం

విలేకర్ల సమావేశంలో మంత్రి పొంగులేటి

హైదరాబాద్

సోమవారం నుంచి నిర్వహించబోయే శాసనసభ సమావేశాల్లో కొత్త రెవెన్యూ చట్టం బిల్లును ప్రవేశపెట్టబోతున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. -మిగతా 3 లో



## ఏడాది పాలనంతా ఎడతెగని వంచనే

-ప్రజాస్వామ్యం అపహాస్యం

-భావప్రకటనా స్వేచ్ఛకు భంగం

- నిరసన తెలిపే హక్కే లేకుండా పోయింది

బీఆర్ఎస్ చార్జిషీట్‌ను విడుదల చేసిన హరీశ్‌రావు

హైదరాబాద్

రేవంత్ సర్కార్ ఏడాది పాలనంతా ఎడతెగని వంచనేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు -మిగతా 3 లో



## సిరియా దేశం లో తిరుగుబాటు

- దేశం విడిచి పారిపోయిన అధ్యక్షుడు అసద్
- అధికారం మాదేనన్న తిరుగుబాటుదారులు
- తాజా పరిణామంపై మిశ్రమ స్పందన

డమాస్కస్ తరంగాలు

సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ పదవీచ్యుతులయ్యారు. అమెరికా మద్దతు కలిగిన సిరియన్ ఫ్రీ ఆర్మీ' దళాల తిరుగుబాటుదారులు ఆదివారం -మిగతా 3 లో

## తెలంగాణ తల్లికి ఘన నీరాజనం




- మెట్రో కారిడార్లు, స్టేషన్లలో ప్రజాపాలన విజయోత్సవాల సంరంభం
- 25 మెట్రో స్టేషన్లలో 'తెలంగాణ తల్లి' చిత్రాల ఏర్పాటు

హైదరాబాద్‌తరంగాలు

ప్రజాపాలన– ప్రజా విజయోత్స వాలను హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ ఘనంగా నిర్వహిస్తోంది. ముఖ్యమంత్రి ఎనుముల -మిగతా 3 లో



## రైతులపై మళ్లీ జులుం

- శంభు సరిహద్దులో బాష్పవాయుగోళాల ప్రయోగం
- ఢిల్లీ సరిహద్దులో ముండ్ల కంచెలు, రోడ్లపై మేకులు, ఇనుప బారికేడ్లు
- యూపీ జైళ్లలోనే రైతుల నిరాహార దీక్ష
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీతరంగాలు

కేంద్రం చర్చలకు సిద్ధపడకపోవడంతో తిరిగి ప్రారంభించిన పంజాబ్ రైతుల ఢిల్లీ మార్చ్‌ను హర్యానా పోలీసులు శంభు సరిహద్దు వద్ద మరోసారి అడ్డుకున్నారు. ఫిబ్రవరి నుంచి కాంక్రీట్ కంచె వేసి, కేంద్ర బలగాలను మోహరించి రైతులను అడ్డుకుంటూనే ఉన్నారు. ఇప్పుడు కూడా అదే యుద్ధ వాతావరణం కనిపించింది. ఢిల్లీ సరిహద్దుల్లో ముండ్లకంచెలు, ఇనుప బారికేడ్లతో దారులు మూసేశారు. దీంతో రైతులు తమ పాదయాత్రను తాత్కాలికంగా నిలిపివేశారు. తదుపరి -మిగతా 3 లో

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం



- కాంగ్రెస్ మ్యానిఫెస్టో ఆధారంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో బీఆర్ఎస్ఎల్పీ భేటీ
- అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహంపై కేసీఆర్ దిశానిర్దేశం
- హాజరైన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- కాంగ్రెస్ ఏడాది పాలనపై హరీశ్‌రావు, కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్‌తరంగాలు

కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గట్టిగా నిలదీయాలని మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కేసీఆర్.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలను వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టో ఆధారంగా వైఫల్యాలను ఎండగట్టాలని తెలిపారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేసి.. పలు అంశాలను ప్రస్తావించారు. తెలంగాణ తల్లి విగ్రహం మార్చటం -మిగతా 3 లో

తరంగాలు

# 43 వేల మంది సైనికుల్ని కోల్పోయాం : జెలెన్‌స్కీ

రష్యాతో మూడేండ్లుగా ఉక్రెయిన్ యుద్ధం




**కీవ్:తరంగాలు**

ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో ఇరువైపుల భారీ సంఖ్యలో ప్రాణనష్టం జరిగినట్టు నివేదికలు అంచనా వేస్తున్నాయి. వీటికి సంబంధించి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కీలక ప్రకటన చేశారు. దాదాపు మూడేండ్లుగా చేస్తున్న యుద్ధంలో 43వేల మంది సైనికులను కోల్పోయామన్న ఆయన.. మరో 3.70లక్షల మది సైనికులు గాయాలపాలయ్యారని వెల్లడించారు. డోనాల్డ్ ట్రంప్ మక్రాన్‌లతో భేటీ అయిన ఆయన.. భవిష్యత్తులో మరోసారి రష్యా దాడి చేసే అవకాశం లేనివిధంగా శాంతి ఒప్పందం అవసరమన్నారు. ”శాంతికి విఘాతం కలిగించడానికి రష్యా ప్రయత్నాలు చేసింది. మాపై దురాక్రమణకు పాల్పడింది. మాకు న్యాయమైన, శాశ్వత శాంతి అవసరమని డోనాల్డ్ ట్రంప్‌తో చెప్పా. గతంలో మాస్కో పదే పదే వ్యవహరించినట్టుగా కాకుండా మరో సారి తమ శాంతికి విఘాతం కలగకుండా ఆ ఒప్పందం ఉండాలి” అని జెలెన్‌స్కీ పేర్కొన్నారు. ఉక్రెయిన్‌లో తక్షణమే కాల్పుల విరమణ అమల్లోకి తేవాలని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డోనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు.

# కొడుకును బావిలో తోసి తల్లి ఆత్మహత్య

-వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో ఘటన



**-నవాబుపేట్‌తరంగాలు**

కొడుకును బావిలో తోసి ఆపై తల్లి కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలంలో ఆదివారం జరిగింది. ఎస్‌ఐ అరుణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గేట్ వనంపల్లి గ్రామానికి చెందిన గుళ్ల రాములు, అరుంధతి(35) దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి కుమారుడు రుత్విక్(7), కూతురు ప్రజ్వల ఉన్నారు. శనివారం సాయంత్రం రాములు పొలం వద్దకు వెళ్లాడు. ఇదే సమయంలో అరుంధతికి ఫోన్ కాల్ వచ్చింది. ఆ ఫోన్ మాట్లాడిన తరువాత ఆమె ఏడుస్తూ కూతురు, కుమారుడిని తీసుకుని గ్రామంలోని ఓ బావి వద్దకు వెళ్లింది. మొదట తన కొడుకుని బావిలో తోసేసింది. ఇది చూసిన ఆమె కూతురు భయపడి అక్కడి నుంచి పారిపోయింది. అనంతరం అరుంధతి కూడా బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ విషయాన్ని మృతురాలి కూతురు గ్రామస్తులకు చెప్పడంతో వారు పోలీసులకు, మృతురాలి భర్తకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను వెలికితీసి, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. చనిపోవడానికి ముందు మృతురాలికి ఎవరు ఫోన్ చేశారు. ఆమె మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఆగ్నేయ బంగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం..



**హైదరాబాద్ తరంగాలు**

తూర్పు హిందూ మహాసముద్రాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో నిన్న ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో, ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) రాష్ట్రానికి వర్ష సూచన చేసింది. ఈ నెల 11, 12 తేదీల్లో రాయలసీమలో కొన్ని చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, మరి కొన్ని ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ వివరించింది. రేపు (డిసెంబరు 9) రాష్ట్రంలో పొడి వాతావరణం ఉంటుందని తెలిపింది. కాగా, రాగల 24 గంటల్లో ఈ అల్పపీడనం పశ్చిమ వాయవ్య దిశగా పయనించి మరింత బలపడుతుందని ఐఎండీ అమరావతి విభాగం వెల్లడించింది. ఇది బుధవారం నాటికి నైరుతి బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తుందని తెలిపింది. ప్రస్తుతం అల్పపీడన ప్రాంతానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం కూడా కొనసాగుతోందని వివరించింది.

# ఉక్రెయిన్‌కు అమెరికా నుంచి డాలర్ల వరద

-సాయాన్ని వేగవంతం చేసిన బైడెన్ సర్కారు

ట్రంప్ అధికారంలోకి రావటానికి ముందు కీలక పరిణామం



**వాషింగ్టన్ తరంగాలు**

అమెరికా ప్రస్తుత అధ్యక్షుడు జో బైడెన్ ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేశారు. ఆ దేశానికి మళ్లీ డాలర్ల వరదను పారించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేసే రోజు దగ్గరపడే కొద్దీ.. బైడెన్ సర్కారు ఉక్రెయిన్‌కు సాయాన్ని వేగవంతం చేస్తుండటం గమనార్హం. తాజాగా ఉక్రెయిన్‌కు దీర్ఘకాలంలో దాదాపు బిలియన్ డాలర్లు (రూ.8.4వేల కోట్లు) సాయం చేస్తామని అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ ప్రకటించారు. ఇప్పటికే దేశ కాంగ్రెస్ ఆమెదముద్ర వేసిన ప్యాకేజీల మొత్తాన్ని ట్రంప్ కార్యవర్గం అధికారం చేపట్టకముందే.. కీవ్‌కు అందజేసేందుకు తొందరపడుతోంది. ”త్వరలోనే ఈ బాధ్యత కొత్త ప్రభుత్వం చేతికి వెళ్తుంది. వారే ఈ యుద్ధం ఏ మార్గంలో వెళ్లాలో నిర్ణయిస్తారు. మేము కొన్నేండ్లుగా వేసిన బలమైన పునాదిపై వారూ ముందుకెళతారని ఆశిస్తున్నాను” అని లాయిడ్ ఆస్టిన్ వివరించారు. ఈ తాజా ప్యాకేజీల్లో డ్రోన్లు, హిమార్స్ రాకెట్ వ్యవస్థల్లో వాడే మందుగుండు సామగ్రి వంటివి ఉన్నాయి. ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధం ఉన్న దశను బట్టి వీటి అవసరం చాలా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ సెక్యూరిటీ అసిస్టెన్స్ ఇనీషియేటివ్ కార్యక్రమం కింద వీటిని అందిస్తున్నారు. భవిష్యత్తులో యుద్ధాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ ఆయుధ సామగ్రి అందజేస్తున్నామని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీని ఇటీవలే ప్రకటించారు. తాజాగా దానికి అదనంగా 988 మిలియన్ డాలర్ల సామగ్రిని ఇస్తామని బైడెన్ కార్యవర్గం ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చింది. అమెరికా నుంచి కీవ్‌కు 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఇటీవల కాలంలో ఉక్రెయిన్‌పై రష్యా దాడులను గణనీయంగా పెంచంది. దీనికి తోడు ఉత్తర కొరియా దళాలు కూడా వచ్చి పోరాడటం మొదలు పెట్టాయి. అమెరికా మిత్ర దేశమైన డెన్మార్క్ ఇప్పటికే ఉక్రెయిన్‌కు రెండో విడత సాయం కింద ఎఫ్-16 యుద్ధ విమానాలను ఇటీవలే అందించింది. వీటి సాయంతో తాము రష్యా క్షిపణులను కూలుస్తున్నట్టు జెలెన్‌స్కీ కూడా ధ్రువీకరించారు. రెండేండ్ల నుంచి జరుగుతున్న భీకర యుద్ధంలో నాటో కూటమి ఉక్రెయిన్‌కు అండగా నిలిచింది. ఇటీవల రష్యా భూభాగంలో దాడులకు వీలుగా దీర్ఘశ్రేణి ఆయుధాల వినియోగానికి కూడా అమెరికా నుంచి కీవ్‌కు అనుమతులు లభించాయి.

# అసెంబ్లీ సమావేశాలకు మూడంచెల బందోబస్తు

**తరంగాలు -హైదరాబాద్**




తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలకు మూడంచెల బందోబస్తును పోలీసు అధికారులు ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ సమావేశాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దాదాపు రెండు వేల మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లను చేశారు. అసెంబ్లీ ప్రధాన గేట్ల వద్ద ఏర్పాటు చేసిన బారీకేడ్ల వద్ద అడుగడుగునా సాయుధ పోలీసులను ఏర్పాటు చేయటమేగాక లోనికి వచ్చే ప్రతి ఒక్కరినీ వాహనాలతో సహా సోదా చేసి మరీ లోపలికి వదిలేలా భద్రతా సిబ్బందికి ఆదేశాలు అందాయి. అలాగే, అసెంబ్లీ లాబీలో సివిల్ దుస్తుల్లో పరిసరాలపై కన్నేసి ఉంచేలా సిబ్బందిని నియమించారు. అసెంబ్లీ ప్రధాన గేటు మొదలుకొని లాబీలోకి ప్రవేశించే మార్గాల వద్ద మెటల్ డిటెక్టర్లను ఏర్పాటు చేసి సీసీ కెమెరాలతో పరిసరాలపై దృష్టిని వేసి ఉంచేలా చర్యలు తీసుకున్నారు. మరోవైపు, అసెంబ్లీ వెలుపల కిలోమీటర్ దూరం వరకు ఎలాంటి సమావేశాలు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించకుండా నిషేధాజ్ఞలను విధించారు. అలాగే, అసెంబ్లీ వైపునకు వచ్చే ప్రధాన కూడళ్ల వద్ద సాయుధ పోలీసులతో పాటు అశ్వికదళాలను కూడా బందోబస్తులో వినియోగించారు. అసెంబ్లీలోకి పాసులు లేకుండా ఏ ఒక్కరినీ అనుమతించరాదని నగర పోలీసు కమిషనర్ సివి ఆనంద్ ఆదేశాలు కింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. బందోబస్తుకు ముందస్తుగా అవసరమైతే రంగంలోకి దింపటానికి ఎస్‌ఐబీ, టీఎస్-ఎస్పీ బలగాలను కూడా సిద్ధంగా ఉంచారు. ముఖ్యంగా, అసెంబ్లీ సమావేశాలను పురస్కరించుకొని విపక్షాలతో పాటు వివిధ యువజన సంఘాలు, విద్యార్థి సంఘాలు అసెంబ్లీ వద్ద ఆందోళనకు దిగే అవకాశమున్నందున వారిని అసెంబ్లీ గేట్ల సమీపంలోకి రాకుండా నిరోధించటానికి నగర టాస్క్‌ఫోర్స్‌తో స్పెషల్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. ఇదిలా ఉంటే, ఆదివారం ఉదయం అసెంబ్లీ వద్ద ఏర్పాటు చేసిన బందోబస్తును సెంట్రల్ జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ స్వీయపర్యవేక్షణలో పోలీసు అధికారులు, సిబ్బంది డ్రెస్ రిహార్సల్స్ నిర్వహించారు.

# ప్రపంచంలోనే అతిపెద్ద గోల్డ్‌బార్

-300 కిలోల బంగారు కడ్డీ తయారీ

-గిన్నిస్ బుక్‌లో చోటు



**దుబాయ్ తరంగాలు**

ప్రపంచంలోనే అతిపెద్ద బంగారు కడ్డీ (గోల్డ్ బార్)ని దుబాయిలో ఆవిష్కరించారు. 300.12 కిలోల బరువు ఉన్న ఈ కడ్డీ ధర రూ.211 కోట్లుగా తయారీదారులు పేర్కొన్నారు. ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్‌ఎల్‌సి తయారు చేసిన ఈ గోల్డ్‌బార్‌ను దుబాయి సౌక్స్ టెన్షన్‌లో శనివారం ప్రదర్శించారు. ప్రపంచంలోనే అత్యధిక బరువున్న బంగారు కడ్డీగా ఈ గోల్డ్ బార్‌ను గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది. గతంలో అత్యధిక బరువున్న (250కిలోలు) బంగారు కడ్డీని తయారు చేసిన రికార్డు జపాన్ పేరిట ఉండేది. తాజాగా 300 కిలోల గోల్డ్ బార్‌ను తయారుచేసి దుబారు ఆ రికార్డును బద్దలుకొట్టింది. స్వచ్ఛమైన బంగారంతో ఈ భారీ కడ్డీని తయారు చేయడానికి దాదాపు పది గంటల సమయం పట్టిందని ఎమిరేట్స్ మింటింగ్ ఫ్యాక్టరీ ఎల్‌ఎల్‌సి డిప్యూటీ జనరల్ మేనేజర్ మహమ్మద్ ఖర్సా తెలిపారు. ‘300 కిలోల గోల్డ్ బార్‌ను తయారు చేయడానికి 8-10 గంటల సమయం పట్టింది. బంగారు కడ్డీని నిర్ణీత ప్రమాణాల ప్రకారం తయారు చేశాం. మేము తయారు చేసింది 300 కిలోల బంగారు కడ్డీ అని నిర్ధరించుకోవడానికి ప్రతిదీ కచ్చితంగా డాక్యుమెంట్ చేశాం. వాటినే గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌కు పంపించాం. బంగారు కడ్డీ విలువ సుమారు 25 మిలియన్ డాలర్లు (93 మిలియన్ యుఎఇ దిర్హామ్‌లు ఉటుంది)’ అని ఖర్సా తెలిపారు. ఈ బంగారు కడ్డీని మింటింగ్ ఫ్యాక్టరీ దుకాణం వెలుపల గాజు పెట్టెలో ప్రదర్శనకు ఉంచారు. దీన్ని చూసేందుకు సందర్శకులు పోటెత్తారు. అనేక మంది సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. భారత్‌లో బంగారం, వెండి ధరలు స్థిరంగా ఉన్నాయి. శనివారం 10 గ్రాముల బంగారం ధర రూ. 78,520 ఉండగా, ఆదివారం నాటికి రూ.30 తగ్గి రూ.78,490కి చేరుకుంది. కిలో వెండి ధర శనివారం రూ.92,978 ఉండగా, ఆదివారం నాటికి అంతే మొత్తంలో ఉంది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఎయిర్ షో.. అదరహో

(మొదటి తరువాయి)

అనిపించింది. ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ వద్ద వాయుసేన విన్యాసాల కార్యక్రమాన్ని, భాషా, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్డు వద్ద ఉన్న హెచ్‌ఎండీఏ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించింది. ట్యాంక్‌బండ్‌పై వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు సందర్శించారు.

పిల్లాపాపలు..చిన్నాపెద్దా..అనే తేడా లేకుండా వైమానిక దళాలు ప్రదర్శించిన విన్యాసాలను ఆసక్తిగా తిలకించారు. విమానాలు తమ సమీపానికి వచ్చిన ప్రతిసారీ కేరింతలు కొడుతూ ఎంజారు చేశారు. తమ సెల్‌ఫోన్లలో బంధించారు. వాయుసేన విమానాల ప్రదర్శనతో వీక్షకులు కుటుంబ సమేతంగా సెల్ఫీలు తీసుకోవడం కనిపించింది. ఎయిర్‌షోలో విమానాలు 360 డిగ్రీల కోణంలో తిరగడం, ఫల్టీలు కొట్టడం, ఒకదానినొకటి క్రాస్ చేసుకోవడం, త్రివర్ణ పతాకాన్ని సూచించేలా మూడు రంగుల పొగను ఒక స్వీకెన్స్‌లో విడుదల చేయడం, లవ్ సింబల్, దాని మధ్యలో బాణం గుర్తును గీయడం లాంటి విన్యాసాలు అబ్బురపరిచాయి. 'మా ప్రదర్శనలూ వీక్షించండి' అన్నట్టుగా ఎయిర్‌షో జరుగుతున్న క్రమంలోనే పక్షులు కూడా గుంపులుగా ట్యాంక్‌బండ్‌పై చక్కర్లు కొట్టడం వీక్షకులను కట్టిపడేసింది. ఎయిర్‌షోను, రాహుల్ సిప్లిగంజ్ పాటలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, ఆయా శాఖల ఉన్నతాధికారులు ట్యాంక్‌బండ్, ప్రసాద్ ఐమాక్స్ థియేటర్ వేదికల నుంచి వీక్షించారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులకు సమాచార శాఖ కమిషనర్ హరీశ్ స్వాగతం పలికారు.

# కొత్త రెవెన్యూ చట్టంపై అసెంబ్లీలో బిల్లు

(మొదటి తరువాయి)

ఒక వైపు ధరణి పోర్టల్ ప్రక్షాళనకు అవసరమైన చర్యలు చేపడుతూనే మరోవైపు దానికి సంబంధించి గత ప్రభుత్వంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఇంకోవైపు కొత్త రెవెన్యూ చట్ట రూపకల్పనకు శ్రీకారం చుట్టి కొలిక్కి తీసుకొచ్చామని చెప్పారు. సీఎం రేవంత్ నాయకత్వంలో ఏడాది కాలంగా పలు నిర్ణయాలు తీసుకుని, రెవెన్యూ సేవలను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చామన్నారు. తద్వారా ఆ విభాగంలో గణనీయనమైన ప్రగతిని సాధించామని వివరించారు. ప్రజాపాలన–విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాలు, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికపై పొంగులేటి మాట్లాడారు. ధరణి పోర్టల్ నిర్వహణ బాధ్యతల నుంచి టెర్రాసిస్ అనే విదేశీ సంస్థను తప్పించి, కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఎన్.ఐ.సీకి వాటిని అప్పగిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఈనెల ఒకటి నుంచి ఎన్.ఐ.సీ ఆ బాధ్యతలను చూస్తోందని చెప్పారు. ధరణి పోర్టల్ కారణంగా రైతులు గతంలో ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తరతరాలుగా తమ యజమాన్యంలో ఉన్న భూములపై వారు సర్వ హక్కులూ కోల్పోయారని చెప్పారు. భూముల వివరాలను ధరణి పోర్టల్‌లో నమోదు చేసే సమయంలో జరిగిన లోపాలు, అక్రమాలు, అవకతవకల వల్ల లక్షలాది మంది రైతులు తీవ్ర మనోవేదనకు గురయ్యారని వాపోయారు. రైతులు తమ భూములను అమ్ముకోవడానికి గాని, ఆ భూములపై బ్యాంకుల నుంచి రుణాలు పొందడానికి గాని అనేక కష్టాలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సామాన్యులకు రెవెన్యూ సేవలు అందేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ముఖ్యంగా ధరణి సమస్యలపై సమీక్షించి వాటి పరిష్కారానికి మార్గాలను చూపించేందుకు భూ నిపుణులతో కమిటీ ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ధరణి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రీకృతమై ఉన్న అధికారాలను వికేంద్రీకరించి, మండల స్థాయిలో తహశీల్దార్‌కు, డివిజన్ స్థాయిలో ఆర్డీఓలకు, జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్లకు సమస్యలను అధికారాన్ని అప్పగించామని వివరించారు. ఒక్కప్పుడు ధరణిలో ఏ ఎంట్రీ మారినా, ఎందుకు మారిందో తెలుసుకోవడానికి వెబ్‌సైట్‌లో కానీ, కాగితాలపైగానీ ఎలాంటి ఆధారం ఉండేది కాదన్నారు. కానీ, ఇప్పుడు ఈ విధానాన్ని మార్చి దరఖాస్తు వచ్చినప్పటి నుండి సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రతీదాన్ని కంప్యూటర్‌లో ఉంచి ఎవరైనా, ఎప్పుడైనా చూసుకునేలా చేశామని వివరించారు. గత ప్రభుత్వంలో ఏ కారణం చెప్పకుండానే దరఖాస్తులను తిరస్కరించే వారనీ, కానీ ఇప్పుడు దరఖాస్తు తిరస్కరించాల్సి వస్తే తిరస్కరణకు గల కారణాలు వివరిస్తూ నివేదికను తప్పనిసరి చేశామని పొంగులేటి చెప్పుకొచ్చారు.

# నేటి నుంచి అసెంబ్లీ

(మొదటి తరువాయి)

తీర్మానంపై చర్చించి, సంతాప తీర్మానాల అనంతరం సభను మళ్ళీ ఈనెల 16వ తేదీకి వాయిదా వేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. సోమవారమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఆవిష్కరించనున్నారు. శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మెన్లతో పాటు మంత్రులంతా ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. దాదాపు లక్షమంది మహిళలను తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే అన్ని జిల్లాల కాంగ్రెస్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలకు టార్గెట్లు విధించినట్టు సమాచారం. దీనితో ఆదివారం నుంచే సచివాలయం, ట్యాంక్‌బండ్, నెక్లెస్‌రోడ్ పరిసరాల్లో జనసమ్మర్థం పెరిగింది. ఇక్కడ నిర్వహించిన వాయుసేన విమాన విన్యాసాలకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. అన్ని ప్రభుత్వ శాఖలు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల్లో అట్టహాసంగా నిర్వహించిన ప్రజాపాలన వార్షికోత్సవ వేడుకల్లో అధికారపార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులంతా బిజీగా ఉన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు జనసమీకరణ సహా అనేక బాధ్యతలు వారిపై ఉన్నాయనీ, అందువల్ల సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించి, వారం తర్వాత తిరిగి కొనసాగించాలని అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనమండలి ఛైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఆదివారం అసెంబ్లీ కార్యాలయంలో సమావేశమై నిర్ణయించినట్టు సమాచారం. గత అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రజాప్రతినిధుల ప్రశ్నలకు రాతపూర్వకంగా సమాధానాలు ఇవ్వాలని స్పీకర్ ప్రసాదరావు ఆదేశించారు. అయితే ప్రజాపాలన విజయోత్సవాల్లో ప్రభుత్వ యంత్రాంగం మొత్తం తలమునకలై ఉండటంతో ఆ పనులు పూర్తికాలేదని తెలిసింది. ఈ వారం రోజుల్లో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అడిగిన ప్రశ్నలన్నింటికీ రాతపూర్వక సమాధానాలు ఇచ్చాకే, తిరిగి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ వారం రోజుల్లోనే సీఎం సహా కొందరు మంత్రులు ఢిల్లీకి వెళ్లాల్సి ఉందనీ, మంత్రివర్గ విస్తరణతో పాటు కేంద్రం నుంచి రావల్సిన నిధుల విషయంలో అధికారుల్ని కలిసిరావాల్సి ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యుత్ కమిషన్ నివేదికపై కూడా అసెంబ్లీలో చర్చించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఈ నేపథ్యంలో దాన్ని అధ్యయనం చేయాల్సి ఉంది. రైతు భరోసాకు సంబంధించిన విధివిధానాలపై ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని సబ్‌కమిటీ సిఫార్సులనూ పరిశీలించి, ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే చర్చించి, నిర్ణయం తీసుకోనున్నారు. అన్నింటికీ ప్రజాపాలన విజయోత్సవాలే ప్రధాన అవరోధంగా ఉండటం, జిల్లాలు సహా రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం అంతా అవే పనుల్లో నిమగమై ఉండటంతో అసెంబ్లీ సమావేశాలను ప్రారంభించి, మళ్లీ వారం తర్వాత పూర్తిస్థాయి చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తున్నది. స్పీకర్, మండలి చైర్మెన్ల సంయుక్త సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డీజీపీ జితేందర్ తదితర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. భద్రతా ఏర్పాట్లపై సమీక్షించారు.

# తెలంగాణ తల్లి విగ్రహం మార్పు మూర్ఖత్వం

(మొదటి తరువాయి)

మూర?త్వమేననీ, ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా..? ఇలా మార్పులు చేసుకుంటూ పోతే ఎలా..? అని చెప్పారు.

ఏడాది కాలంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలతోపాటు హైడ్రా, లగచర్ల ఘటనలపై కూడా ప్రశ్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కేటీఆర్, హరీశ్‌రావు, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, మల్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, పద్మారావు గౌడ్, తలసాని శ్రీనివాస్ యాదవ్, వేముల ప్రశాంత్ రెడ్డి, మాగంటి గోపీనాథ్, గంగుల కమలాకర్, చింతా ప్రభాకర్, సుధీర్ రెడ్డి, అనిల్ జాదవ్, పాడి కౌశిక్‌రెడ్డి, మాణిక్‌రావు, వివేక్ మందా గౌడ్, బండారు లక్ష్మారెడ్డితో పాటు ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, సుంకరి రాజు, షేర్ సుభాష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, వంటేరు యాదవ రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, మధుసూదనా చారి, మహమూద్ అలీ, రమణ, దేశపతి శ్రీనివాస్, మధుసూదన్ టాటా, వాణి దేవి, రమణరెడ్డి తదితరులున్నారు.

**ప్రజా సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం : ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్**

ప్రజా సమస్యలపై అసెంబ్లీ సమావేశాల్లో గళం విప్పి పోరాడుతామనీ, ప్రజలకు అండగా ఉంటామని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్ తెలిపారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మాజీ సీఎం కేసీఆర్ ఆదివారం దిశా నిర్దేశం చేసిన అనంతరం విలేకరులతో హరీశ్‌రావు, కేటీఆర్ వేర్వేరుగా మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలుకు మొదటి శాసనసభలో చట్టబద్ధత తెస్తామని హామీనిచ్చినా అమలు చేయలేదన్నారు. ఇలాంటి ఎన్నో హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చెందిందని విమర్శించారు. ఫార్మాసిటీ పేరుతో లగచర్లలో గిరిజనుల భూములను అక్రమంగా లాక్కొని వారిపై కేసులు పెట్టి జైలుకు పంపిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. రైతులకు రూ. 2లక్షల రుణమాఫీ, రైతు భరోసా రెండు పంటలకు ఇవ్వడంలో విఫలమయ్యారని తెలిపారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ నిరంతరం గళం విప్పి పోరాటాలు చేస్తున్నదన్నారు. దళిత బంధు, బీసీ బంధు, గిరిజ బంధు వాటిపై శాసనసభ, శాసన మండలిలో పోరాటం చేస్తామన్నారు. ప్రభుత్వం కలసి రాకపోతే అర్జెంటు మోషన్ ఇచ్చి అయినా.. చర్చలకు పట్టు పడుతామని తెలిపారు.

# సిరియా దేశం లో తిరుగుబాటు

(మొదటి తరువాయి)

ఉదయం రాజధాని డమాస్కస్‌ను ఆక్రమించుకోవడంతో సిరియా తిరుగుబాటుదారుల వశమైంది. అధ్యక్షుడు అసద్ దేశం విడిచి విమానంలో అజ్ఞాత ప్రదేశానికి వెళ్లిపోయారని సీనియర్ సైనిక అధికారి ఒకరు తెలిపారు. దీంతో 24 ఏళ్ల అసద్ పాలనకు తెరపడిందని ఆర్మీ కమాండ్ అధికారులు చెప్పారు. హయత్ తెహ్రీర్ అల్–షామ్ (హెచ్‌టిఎస్), ఫ్రీ సిరియన్ ఆర్మీ (ఎఫ్ఎస్ఎ), ఇతర స్థానిక మిలీషియా గ్రూపులతో కూడిన కూటమి వారం రోజుల తిరుగుబాటులో కీలకమైన నగరాలను ఒకటి తరువాత ఒకటి ఆక్రమిస్తూ చివరి దుర్గమైన డమాస్కస్‌ను స్వాధీనం చేసుకోవడంతో అసద్ ప్రభుత్వం పతనమైంది. తిరుగుబాటు నాయకుడు అబూ మహ్మద్ అల్ జొలాని నేతృత్వంలోని హయత్ తెహ్రీర్ అల్ షామ్ (హెచ్‌టిఎస్) ఒక ప్రకటన చేస్తూ 'ఈ రోజుతో ఒక చీకటి శకం ముగిసింది. కొత్త శకానికి నాంది పలుకుతున్నాం' అని పేర్కొంది. సిరియాలో చోటుచేసుకున్న ఈ నాటకీయ పరిణామాలపై రష్యా, ఇరాన్, ఇరాక్ తదితర పశ్చిమాసియా దేశాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేయగా, అమెరికా, ఫ్రాన్స్, ఇజ్రాయిల్ తదితర దేశాలు దీనిని స్వాగతించాయి. సిరియాలోని డమాస్కస్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని, ప్రభుత్వ ప్రసార కేంద్రాలతో సహా కీలకమైన కేంద్రాలను వశపరచుకున్న తర్వాత తిరుగుబాటు దళ కమాండర్ అహ్మద్ అల్ షరా మొదటిసారి జాతి నుద్దేశించి టెలివిజన్‌లో ప్రసంగిస్తూ, ప్రభుత్వ సంస్థలు వేటితోను మిలిటరీ అప్రోచ్ కాకూడదని హుకుం జారీ చేశారు. అధికారికంగా అధికార మార్పిడి జరిగేంత వరకు మాజీ ప్రధాని మహ్మద్ అల్ జలాలీ ఆధ్వర్యంలోనే పరిపాలన ఉంటుందని చెప్పారు. అయిదు దశాబ్దాల బాత్ పార్టీ నిరంకుశ పాలనకు నేటితో తెర పడింద న్నారు.

# తెలంగాణ తల్లికి ఘన నీరాజనం

(మొదటి తరువాయి)

రేవంత్ రెడ్డి దిశానిర్దేశంతో రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనా చిత్రాన్ని రద్దీ ఎక్కువగా ఉండే మెట్రో స్టేషన్లలో ప్రదర్శించింది. 'జయ జయహే తెలంగాణ–జననీ జయకేతనం' అంటూ తెలంగాణ స్ఫూర్తిని అంది పుచ్చుకుంటూ మొత్తం 25 మెట్రో స్టేషన్లలో కొత్తగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' చిత్రాలను ఏర్పాటు చేసినట్టు హెచ్‌ఎంఆర్‌ఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలను హైదరాబాద్ మెట్రో స్టేషన్ల పరిధిలో జోరుగా నిర్వహిస్తున్నామని చెప్పారు. మెట్రో రైల్ రెండవ దశ ముఖ్య అంశాలను తెలియజేసేలా స్టేషన్ల కాన్‌కోర్స్, ప్లాట్‌ఫామ్‌లపైన స్టాండ్‌లను ఏర్పాటు చేశామని, ప్రధాన మార్గాల్లో మెట్రో పిల్లర్లకు హోర్డింగ్‌లను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సంవత్సరం కాలంలో ప్రభుత్వ విజయాలను, మెట్రో సాధిస్తున్న ప్రగతిని వివరించామని వెల్లడించారు. అందమైన విద్యుద్దీపాల అలంకరణతో ముఖ్యమైన మెట్రో మార్గాలు ప్రజలను విశేషంగా అలరిస్తున్నాయి. కాంగ్రెస్ ఏడాది పాలన విజయాలను ఘనంగా ప్రతిబింబించేలా హైదరాబాద్ మెట్రో రైల్ సంస్థ, నేను సైతం అంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటోంది.

# ఏడాది పాలనంతా ఎడతెగని వంచనే

(మొదటి తరువాయి)

విమర్శించారు. ఈ కాలంలో ప్రజాస్వామ్యం అపహాస్యానికి గురైందనీ, భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లిందని వాపోయారు. నిరసన తెలిపే హక్కే లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో హరీశ్‌రావు 'కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలన చార్జిషీట్'ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%౫% రేవంత్ సర్కార్ లోపాలను ఎండగట్టారు. ఆరు గ్యారెంటీల అమల్లోని డొల్లతనాన్ని బట్టబయలు చేశారు. ఆరు గ్యారంటీలతోపాటు ఏడో గ్యారెంటీ అయిన ప్రజాస్వామ్య పాలనను అందిస్తామంటూ అధికారంలోకి వచ్చిన రేవంత్%౫% నిరంకుశత్వాన్ని మిగిల్చారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఎరగని నిర్బంధకాండను రుచి చూపిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూళ్లు, హాస్టళ్ల ముందు పికెట్లు, ముఖ్యమంత్రి సొంతూరుకు వెళ్లేందుకు కూడా పోలీసుల అనుమతి, మీడియా, సోషల్ మీడియాపై ఆంక్షలు, రాజకీయ కక్షతో తప్పుడు కేసు బనాయింపు, లైబ్రరీల్లో సైతం లాఠీఛార్జీలు, అశోక్ నగర్‌ను శోకసంద్రంగా మార్చిన వైనాన్ని ఆయన ఈ సందర్భంగా ఏకరువు పెట్టారు. బుల్డోజర్లతో ఇండ్లను కూల్చి పేదల జీవితాలను ఛిద్రం చేశారని వాపోయారు. లగచర్ల లంబాడీల మీద థర్డ్ డిగ్రీని ప్రయోగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రకంగా సీఎం రేవంత్‌రెడ్డి పాలన ఎమర్జెన్సీని తలపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన పాలనంతా ప్రతిపక్షాలకు తిట్లు, ప్రజలను కొట్టుడు, దేవుళ్ల మీద ఒట్లు, తనకు, తన వారికి దోపిడీ సొమ్ము నోట్లంటూ ఎద్దేవా చేశారు. ప్రతీరోజూ ప్రజా దర్బార్ హామీతో అధికారంలోకి వచ్చిన రేవంత్%౫% దాన్ని ఒక్క రోజు బాగోతంగా మార్చారని సెటైర్లు విసిరారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామనే హామీని తుంగలో తొక్కారని విమర్శించారు. కేసీఆర్ మార్క్ పాలన దేశానికి దిక్సూచి అయితే, రేవంత్ మార్క్ పాలన దేశం ముందు నవ్వుల పాలైందని దుయ్యబట్టారు. ఎయిర్ పోర్టు రద్దు, ఫార్మాసిటీ రద్దంటూ అనాలోచిత ప్రకటనలతో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారని విమర్శించారు.

# రైతులపై మళ్లీ జులుం

(మొదటి తరువాయి)

కార్యాచరణను సోమవారం నిర్ణయిస్తామని నేతలు తెలిపారు. 101 మందితో కూడిన బృందం ఆదివారం కాలినడకన సాగింది. అనుమతి లేని కారణంగా అక్రమ పాదయాత్ర చేయలేరని పోలీసులు మైక్ లో తెలిపారు. 'మీరు రైతులని రుజువు ఉందా?' అంటూ ప్రశ్నించడం వాగ్వాదానికి దారితీసింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు వారిపై టియర్‌గ్యాస్ షెల్స్ ప్రయోగించారు. రైతుల కండ్లు మండుతుంటే.. సహచర రైతులు అండగా నిలిచారు. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు అదే కొనసాగడంతో పాదయాత్రను నిలిపివేశారు. పది మంది గాయపడ్డారనీ, ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని రైతు నాయకుడు సర్వన్ సింగ్ పాందర్ తెలిపారు. సమస్యను కేంద్రం పరిష్కరించే వరకు పోరాటాన్ని విరమించేది లేదని స్పష్టం చేశారు.కాగా, ఖనోరీ సరిహద్దులో రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించి ఆదివారం నాటికి 13 రోజులు పూర్తయింది. రైతులు సమ్మె తీవ్రతరం చేయడంతో ఖనోరి, శంభు ప్రాంతాల్లో పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. శంభులో నిషేధ ఉత్తర్వులు ప్రకటించారు. ఆ ప్రాంతంలో మొబైల్ ఇంటర్నెట్ సేవలు నిషేధించారు. ఢిల్లీ సరిహద్దుల్లో కూడా భద్రతను పెంచారు. రైతుల డిమాండ్లలో రుణ మాఫీ, మద్దతు ధరలకు చట్టపరమైన రక్షణ వంటివి ఉన్నాయి.

# చపాట మిర్చికి జియోగ్రాఫికల్ ఇండెక్స్ ట్యాగ్ లభించడం గర్వించదగ్గ విషయం.





**నాటి శ్రమ కృషి నేడు ఫలితాన్ని ఇచ్చింది. మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నర్సంపేట ఆర్సి 08 డిసెంబర్ (తరంగాలు):** ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న చపాట మిర్చికి జియోగ్రఫీకల్ ఇండెక్స్ ట్యాగ్ (జి .ఐ) లభించడం గర్వించదగ్గ విషయం.నాటి శ్రమ కృషి నేడు ఫలితాన్ని ఇచ్చిందని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.దుగ్గొండి మండలం తిమ్మంపేట గ్రామంలోని తిమ్మంపేట చిల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కంపెనీ లిమిటెడ్ సంఘం ఎఫ్ పిఓ డైరెక్టర్ లను అభినందించి శాలువతో సన్మానీంచినా మాజీ శాసనసభ్యులు. పెద్ది సుదర్శన్ రెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ.చపాట మిరపకు జిఐ ట్యాగింగ్ కోసం దుగ్గొండి మండలం తిమ్మంపేట 2019 లో ఏర్పాటు చేసిన మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ వారు రెండేళ్ల క్రితం దరఖాస్తు చేయగా ఐపిఓ. ఇండియన్ పేటెంట్ ఆఫీస్ వారు తాజాగా ఆమోదించడం జరిగిందినర్సంపేట నియోజకవర్గం లోని నర్సంపేట రూరల్ మండలం, నల్లబెల్లి, దుగ్గొండి మండలాలలో చపాటారకం మిర్చిని ప్రత్యేక పంటగా పండిస్తున్నారు మన ప్రాంతంలో పండించిన చపాట రకం మిర్చికి అంతర్జాతీయ స్థాయిలో ప్రామాణికం కలిగినదిగా , అధిక ధర లభిస్తూ ఉంటుందిగతంలో మిర్చి పంటకు నల్లి పురుగు ఇతర వ్యాధులు వచ్చినప్పుడు ముంబాయి బెంగళూరు నుంచి సైంటిస్ట ల పిలిపించి నేషనల్ ల్యాబ్స్ ద్వారా పరీక్షలు చేపించడం జరిగింది2019 నుండి నర్సంపేట ప్రాంతంలో ఎఫ్ పి ఓ. లను ఏర్పాటు చేసి మిర్చి రైతులు యూనిట్ గా అనేక పరిశోధన సంస్థలను సంప్రదించి నర్సంపేట ప్రాంతంలో పండిస్తున్న ఈ చపాట రకం మిర్చి కి గుర్తింపు లభించడం కోసం ప్రయత్నించేయడం జరిగింది తాజాగా జి ఐ ట్యాగ్ తో ఈ రకం మిర్చి ప్రత్యేక గుర్తింపు సాధించినట్లు అయ్యింది . తెలంగాణ నుంచి జిఐ ట్యాంక్ సాధించిన 18 ఉత్పత్తిగా చపాట వరంగల్ నర్సంపేట మిర్చి నిలిచింది 2019 సంవత్సరంలో ఆలోచించినటువంటి ఆలోచనల ఫలితం అప్పటి ఆలోచనలు ఇప్పుడు ఫలితాలు ఇచ్చాయి అప్పటి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు వ్యవసాయ నిపుణులను, ఇతర బ్యాంకు అధికారుల యొక్క అనుభవాలను పరిశీలించిన తర్వాత సమీక్షించి ఆనాడు నర్సంపేట నియోజకవర్గం లో రాష్ట్రంలోనే అత్యధికంగా 89 ఎఫ్ పి ఓ లను ఏర్పారు చేశాము పార్టీలకు అతీతంగా 24 ఎఫ్ పిఓ. లకి ప్యాడి కొనుగోలు కేంద్రాలు ప్రత్యేక జీవో ద్వారా అనుమతులు తీసుకురావడం జరిగింది మిర్చి ,టర్మరిక్ , వెజిటేబుల్, ప్యాడి తో పాటు ఇతర పంటల సంబంధించి ప్రత్యేక ఎఫ్ పి ఓ. లు ఏర్పాటు చేసాముదళిత రైతుల సంబందించిన,గిరిజన రైతులకు అనేక రకాలైన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆనాడు అన్నీ పరిశీలించి రైతులను ఈ ఎఫ్ పి ఓ. సంగాల కిందికి తీసుకురావడం జరిగింది నర్సంపేట నియోజకవర్గం లో 32,000 మంది రైతులను 89 ఎఫ్ పి ఓ. ల ద్వారా ఏకం చేసాము అందులో నకిలీ పురుగు మందులు , బెడద లేకుండా, వాళ్ళే బిజినెస్ నిర్వహించుకోవడం నకిలీ విత్తనాల బెడద లేకుండా, వారే విత్తనాల వ్యాపారం చేసుకోవడం, విత్తనాలు తయారు చేయడం జరుగుతుంది 2 రెండు ప్లాంట్లను 60 లక్షల రూపాయలతో ఉచితంగానే ప్రభుత్వ సొమ్ముతో బుధరావుపేట గ్రామంలో ఒకటి, నర్సంపేట పట్టణంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగింది అందులో ప్రత్యేకంగా మిర్చి తిమ్మంపేట, ప్రత్యేకంగా ఇవాళ దేశంలో నీ గుర్తింపు పొందే అటువంటి ఎస్ పి ఓ గా మన ముందు కనిపిస్తుంది మన ప్రాంతంలో ముఖ్యంగా పూర్వపు వరంగల్ జిల్లాలో ముఖ్యంగా భూపాలపల్లి జిల్లా, ములుగు జిల్లా, మహబుబాద్ జిల్లా తో పాటు, వరంగల్, హన్మకొండ జిల్లాలలో కూడా ఎక్కువగా, రైతులు పండిస్తున్నారు ప్రత్యేకదృష్టి పెట్టి చపట మిర్చికి, భౌగోళిక గుర్తింపు కోసం ఆనాడే మూడు సంవత్సరాల ఆడిటి పూర్తి చేసిన తిమ్మంపేట మిర్చి ఎఫ్ పి ఓ.ద్వారా హార్టికల్చరర్ యూనివర్సిటీ శాస్త్రవేత్తల ద్వారా చెన్నైలో ఉన్నటువంటి సంస్థకు అప్లికేషన్ పెట్టించాము.దానికి సంబంధించిన అన్ని రకాల వివరాలు , సమావేశాలు, సమీక్షలు, పేపర్ వర్క్ గత మూడు సంవత్సరాల కృషి జరిగింది ఇవాళ ఆ కృషి ఫలితాన్ని ఇచ్చింది, చాలా సంతోషంగా, ఆనందంగా ఉంది ఇవాళ జియాలజీలకల్ ఇండికేషన్ భౌగోళిక గుర్తింపు అనేది ఇవాళ వరంగల్ చపాట మిర్చికి రావడం అందులో కృషి ఫలించడం చాలా సంతోషంగా ఉంది అభినందనలు తెలియజేస్తున్నాను అఖిలభారత స్పైసిస్ బోర్డ్ కేరళలోని కొచ్చిన్ లొ ఉంది హెడ్ క్వార్ ఆ కొచ్చి కుడా నేను వెళ్ళడం జరిగింది.దానితో పాటు ఇవాళ స్పైసిస్ బోర్డు ద్వారా మిర్చి రైతులకు హార్టికల్చరర్ ద్వారా పంటలు పండించే హార్టికల్చరర్ పంటల రైతులకి , సంబంధించి అనేక రకాల సబ్సిడీలు, హక్కులు, అనుభవాలు, శాస్త్రవేత్తల సలహాలు , సూచనలు అన్ని కూడా అందుబాటులోకి తీసుకురావడం సంబంధించి ఈ యొక్క మిర్చి అసోసియేషన్ ను స్పైసిస్ బోర్డు కు సంబంధించినటువంటి , సేవలను సద్వినియోగ ప రచుకోవడానికి కృషి చేస్తాం.ఈ స్థాయికి రావడానికి సంబంధించి అనేక మంది అధికారులు, చాలా మంది సహకరించారు వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల పార్టీ అధ్యక్షుడు నర్సంపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డైరెక్టర్ తిమ్మంపేట మిర్చి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ డైరెక్టర్లు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మండలోజు అల్లా చారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణం, అశోక్ నగర్ కు చెందిన మండలోజు అల్లా చారి(48 సంవత్సరాలు) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం ఉదయాన్నే స్వర్గస్తులయ్యారు. ఈ విషయంలో తెలుసుకున్న తాజా మాజీ ఎమ్మెల్యే & బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు అల్లా చారి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. ఈ సందర్భంగా, వారి మృతి పట్ల ప్రగాడ సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్బంగా డిసిఎమ్ఎస్ నల్లగొండ జిల్లా వైస్ ఛైర్మన్ దుర్గంపూడి నారాయణ రెడ్డి, ర్యా0బో శ్రీనివాస రెడ్డి, అంగోతు హాతీరాం నాయక్, తలకొల శ్రీధర్ రెడ్డి, పందిరి వేణు, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, కటికం సైదులు రెడ్డి, గణపురం కృష్ణయ్య, సోమా చారి తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలకు పాల్పడిన నిందితుడు అరెస్ట్



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలో పలు దొంగతనాలు చేసిన నిందితుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా 24 గంటల్లో కేసును ఛేదించిన పోలీసులు, నిందితుడి వద్ద నుండి 3 పంచలోహ విగ్రహాలు, వెండి, బంగారు ఆభరణాలు మరియు 1 లక్ష 79 వేల నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ ఘటనపై మిర్యాలగూడ డివిజన్లో జరుగుతున్న పలు దొంగతనాలపై నిందితుని గుర్తించిన పోలీసులు, సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో ఈ సమాచారాన్ని తెలియజేశారు.డిఎస్పి రాజశేఖర్ రాజ్ మాట్లాడుతూ, దొంగతనాలు నివారించేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశాం అని తెలిపారు.

## మంత్రి కొండ సురేఖ పై నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నాం

**టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**వరంగల్ ప్రతినిధి, 08డిసెంబర్(తరంగాలు):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో అక్రమంగా కోడెల విక్రయం జరిగినట్లు మంత్రి కొండా సురేఖ పై వచ్చిన నిరాధారణమైన ఆరోపణలను ఖండిస్తున్నట్లు టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే రీతిలో కుట్రపూరితంగా ప్రచారం అవుతున్న తప్పుడు వార్తను ఖండిస్తున్నట్లు తెలిపారు.దేవదాయ శాఖ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తు రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్న దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ పై ఓర్వలేక బీఆర్ఎస్, బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. బీసీ మంత్రి అయిన కొండా సురేఖ పై బురదజల్లే ప్రయత్నం ఇకనైనా మానుకోవాలని బీఆర్ఎస్, బిజెపి నాయకులను వెంకట రమేష్ గౌడ్ హెచ్చరించారు.

## అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు

**-యువ న్యాయవాది ధర్మారపు శ్రీకాంత్**




**తొర్రూరు డిసెంబర్ 8 తరంగాలు...** విద్యార్థి దశ నుండి దళిత సంఘాల ఆధ్వర్యంలో మానవ హక్కుల, విద్యార్థి హక్కుల పరిరక్షణకై ఉద్యమాలు చేసినందుకు గుర్తింపు సందర్భంగా శనివారం జరిగిన అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి దశలో దళిత హక్కుల పరిరక్షణ కోసం, దళిత విద్యార్థుల యొక్క హక్కుల కోసం పోరాడడమే కాకుండా రాజ్యాంగ పైన దళితులకి అవగాహన కల్పించడం కోసం అనేక పోరాటాలు చేసిన దళిత విద్యార్థి నాయకుడు, యువ న్యాయవాది ధర్మారపు శ్రీకాంత్ కి ఐక్యరాజ్య సమితి మెంబెర్, అంతర్జాతీయ పార్లమెంట్ ( ఐ ఎన్ టి ఎల్.) ఆసియాకు విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి , ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ & హ్యూమన్ చైర్ హోల్డర్ను కూడా తీసుకుంటుంది హక్కుల ప్రముఖ శాస్త్రవేత్త & వ్యవస్థాపక ఛైర్మన్ మరియు ఏ యు జి పి/ యు ఎన్ యు జి పి యుఎస్ఏ యొక్క చీఫ్ రెక్టర్ & డిప్లొమాటిక్ మిషన్ & యు ఎన్ జి డి వో యూఎస్ఏ ఛైర్మన్, మానవ హక్కులు & రాజ్యాంగ హక్కులు, యునైటెడ్ కింగ్డమ్లోని ఆక్స్ఫర్డ్ హయ్యర్ అకాడమీ గవర్నర్ హెచ్.ఇ. ప్రొఫెసర్ డాక్టర్ మధు కృష్ణన్ చేతుల మీదుగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికన్ ఎక్సలెన్స్ అవార్డు- దళిత హక్కుల, శాంతి పరిరక్షణ విభాగంలో విద్యార్థి నాయకుడిగా చేసిన సేవలకు గుర్తింపుగా అమెరికన్ ఎక్సలెన్స్ అవార్డ్ అందుకున్నారు.ధర్మారపు శ్రీకాంత్ (యువ న్యాయవాది) మాట్లాడుతూ ఈ అవార్డ్ ఇవ్వడంతో నాకు అదనంగా బాధ్యతలను పెంచారని కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణకు అలాగే , అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేస్తూ, పౌరుడి జీవనం రాజ్యాంగం మీద ఆధార పడాలి అంబేద్కర్ ఆశయంతో ముందుకు సాగాలి అని పిలుపునీచ్చారు.

## జగద్గిరిగుట్ట లో భారతీయ మగ్దుమ్ సంఘం జెండా ఎగురవేత



**కుత్బుల్లాపూర్ తరంగాలు** భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట లో హైద్రాబాద్ ఇంటిగ్రేటెడ్ ఎంఎస్ డబ్లు లిమిటెడ్ లో జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.సిఐటియు వాళ్లు కార్మికులను ఎంత అన్యాయం చేశారో ప్రసిడెంట్ రాము కార్మికులకు వివరించారు.వేతన ఒప్పందం చేయకుండా కాలయాపన చేస్తూ యాజమాన్యం తో కలసి కార్మికులను అన్యాయం చేస్తూ తిరిగి బిఎంఎస్ యూనియన్ నాయకులను కార్యకర్తలను బదునామ్ చెస్తూ కాలం గడుపుతున్న సిఐటియు ను తరిమి కొట్టాలని బిఎంఎస్ పిలుపు ఇచ్చారు. రాబోవుకాలంలో ఎన్నికలు వస్తాయి కాబట్టి భారీ సంఖ్యలో బిఎంఎస్ మెంబర్ షిప్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ టి.రాము, బిఎంఎస్ సీనియర్ నాయకులు టీ. జయేందర్ , యూనియన్ జనరల్ సెక్రెటరీ ఎ .మహిపాల్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ , ఇంద్రాల మహేష్ , వైస్ ప్రెసిడెంట్ పి .అంజయ్య , బిఎంఎస్ కమిటీ మెంబర్స్ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

# నూతన తేమ పరిశీలన మిషన్లు తెప్పించాలని ఆర్డీవోను ఆదేశించిన ఎమ్మెల్యే దొంతి.




**తరంగాలు న్యూస్ ఆర్సి**
ఆదివారం రోజున ఖానాపూర్ మండలంలోని రాష్ట్రప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి 500బోనసిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వం నిబంధనకు అనుకూలంగా రైతులు ధాన్యాన్ని విక్రయించాలితాలు తరువు పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దుఖానాపురం మండల కేంద్రంలో మార్కెట్ సబ్ యార్డ్ లో నిర్వహిస్తున్న ధాన్య కొనుగోలుకేంద్రాన్నినర్సంపేటశాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డిగారుపరిశీలించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి గారు



మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ధాన్యాన్ని శుద్ధి చేయాలని, మిల్లర్లు తరుగు,తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేద్దని అన్నారు. నూతన తేమ పరిశీలను యంత్రాలను తీసుకురావాలని నర్సంపేట ఆర్డిఓ ను ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులు పండించిన సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ను అందిస్తున్నామని తద్వారా కౌలు రైతుకు కానీ, యాజమాన్య రైతుకు గాని వ్యవసాయం చేసే ప్రతి రైతుకు లబ్ధి ఎలక్ట్రానిక్ సిటీ అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డిఓ ఎమ్మార్వో ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులుపాల్గొన్నారు.

# ఇంతియాజ్ పై ఆరోపణలు మానుకోవాలి

**ఎదుగుదల చూసి ఓర్వలేకనే నిందలు**
**-ఒకే కుటుంబంలో మూడు పార్టీలు**
**-మహిళలను రెచ్చగొట్టి అనవసర రద్ధాంతం**
**-పిసిసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కో ఆర్డినేటర్ అడుప మహేష్**



**వరంగల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 8,(తరంగాలు)**
అందరినీ కలుపుకపోతూ డివిజన్ ను అభివృద్ధి పతంలో తీసుకు వెళ్తున్న కాంగ్రెస్ పార్టీ 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ పై చౌకబారు ప్రకటనలు మానుకోవాలని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు. ఆదివారం ఎన్టీఆర్ నగర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర మాజీ కోఆర్డినేటర్ అడుప మహేష్,ఎన్టీఆర్ నగర్ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ తదితరులు మాట్లాడుతూ ఎన్టీఆర్ నగర్లో గతంలో రెండు సంవత్సరాల పదవీ కాలానికి అభివృద్ధి కమిటీని వేయగా ఇటీవల కొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. కానీ తన భర్త పదవిపోవడంతో ఓ మహిళ ఇతర మహిళలకు కూడగట్టుకొని సయ్యద్ ఇంతియాజ్ ను లక్ష్యంగా చేసుకొని మహిళలను అవమాన పరచాడని అసత్య ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. మహిళలంటే ఎంతో గౌరవించే ఇంతియాజ్ ఓ మహిళ జీవితాన్ని నిలబెట్టేందుకు సామరస్యంగా పోలీస్ స్టేషన్ లో మాట్లాడదామని ప్రయత్నించగా బిజెపికి చెందిన ఓ మహిళ 40 మందిని కూడగట్టుకుని స్టేషన్ నందు అనవసర రాద్ధాంతం చేయడంతో ఇంతియాజ్ అక్కలు ఇంతమంది ఇక్కడ ఎందుకు ఇది ఒక అమ్మాయి జీవితానికి సంబంధించిన అంశం సామరస్యంగా మాట్లాడుకుందామని చెప్పారని అన్నారు. సదరు బిజెపి మహిళ బిజెపి టీఆర్ఎస్ పార్టీలకు చెందిన వారిని కూడగట్టుకుని ఇంతియాజ్ మహిళలను అవమానించారని అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి చెందిన మహిళ కుటుంబంలో ముందు కుటుంబాన్ని సరిచూసుకోవాలన్నారు. ఎన్టీఆర్ నగర్ లో ఇప్పటికైనా చిచ్చులు పెట్టడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ నగర్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కొత్తపెల్లి యాదగిరి,ప్రధాన కార్యదర్శి ఈర్ల రాజు,కోశాధికారి డాక్టర్ రాజేందర్,సహాయ కార్యదర్శి లాగళ్ల బిక్షపతి,ఉపాధ్యక్షులు ఒర్సు అంజయ్య,ముఖ్య సలహాదారులు పల్లె పార్టీ రమేష్ రెడ్డి,సహాయ కార్యదర్శి చెరుకు హరిబాబు, ఆర్గనైజర్ జక్కుల ప్రశాంత్, ఉబిది సారంగం,కస్తూరి భరత్,కొమ్ము వినయ్,గోదాసి పూర్ణచందర్,ఎన్టీఆర్ నగర్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎస్కే సైజాజి, ప్రధాన కార్యదర్శి మారుపాటి ఎలేంద్ర,ఎన్టీఆర్ నగర్ ఇందిరమ్మ కమిటీ మెంబర్ అడప నాగలక్ష్మి,ఎండి నజీమా బొద్దుల సరిత,పుష్ప. తుపాకుల కళావతి,శోభ,భూతం రజిత, తదితరులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అల్లం కిరణ్ టాలెంట్ టెస్ట్‌కు అపూర్వ స్పందన డిసెంబర్ 13న వర్ధంతి సభ

**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):**
అల్లం కిరణ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు పట్టణంలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల నుంచి విద్యార్థులు ఘనంగా స్పందించారు. ఈ టాలెంట్ టెస్ట్ మరియు ఎస్సే రైటింగ్ కాంపిటీషన్‌లో 300 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డిసెంబర్ 13న అల్లం కిరణ్ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ లోటస్ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమంలో టాలెంట్ టెస్ట్ విజేతలైన విద్యార్థులకు ప్రముఖుల చేత బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్లం కిరణ్ కుటుంబ సభ్యులు, శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొంటారని, విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం మరియు సృజనాత్మకత పెంపొందించే సూచనలు ఇవ్వనున్నారని వివరించారు. ఎస్సే రైటింగ్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమానికి హాజరై దానిని మరింత గొప్పగా చేయాలని ఆయన కోరారు.



వీడియో పాయింట్
1. అల్లం కిరణ్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థుల స్పందన.
2. డిసెంబర్ 13న వర్ధంతి సభలో బహుమతుల ప్రదానం.
3. లోటస్ హైస్కూల్‌లో ప్రత్యేక సమావేశం.
4. అల్లం కిరణ్ కుటుంబ సభ్యులు మరియు ప్రముఖుల హాజరు.
5. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథంపై అవగాహన.

## 3లక్షల విత్తనల సేకరించిన యువతను అభినందించిన పద్మశ్రీ వనజీవి రామయ్య



**మిర్యాలగూడ ఆర్సీ, డిసెంబర్8(తరంగాలు):**
పద్మశ్రీ దరిపల్లి రామయ్య స్ఫూర్తితో మూడు లక్షల విత్తనాలు సేకరించిన మిర్యాలగూడ గాంధీనగర్ యువత ను మిర్యాలగూడ నుండి ఖమ్మం వెళ్లి దరిపల్లి. రామయ్య జానమ్మ దంపతులకు శాలువతో సన్మానం చేసి మొక్కను ఇవ్వడం జరిగింది. వనజీవి రామయ్య మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ యువత పర్యావరణం కోసం, మొక్కలు నాటాలని, ప్రకృతిని కాపాడాలని, తను కూడా చిన్నతనం నుంచి మొక్కలు నాటడం విత్తనాలు సేకరించడం చేశానని, వివిధ ఔషధ మొక్కల గురించి, తెలియజేసి ఎక్కువ వేప,గానుగ,మర్రి,రాగి, పొగడ, నెరడు,చింత,వివిధ, మొక్కలు నాటాలని తెలియజేశారు. ప్రభుత్వానికి ఆదాయాన్నిచ్చే మొక్కలు టేకు, ఎర్రచందనం, అశ్వగంధ, వివిధ మొక్కలు కూడా నాటాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవిరెండ్ల సందీప్ కుమార్, దైద.శ్రీనివాస్,దైద.కిరణ్, షేక్. రూహిద్,కందికంటి.విష్ణు, దైద.సాయినాథ్, కందికంటి.రాజశేఖర్, ఉబ్బపల్లి పవన్, కందిగంటి. సైదులు, దైద.పవన్, కొత్తపల్లి మనీ. దేశం కోసం. ప్రకాష్, ఉపాధ్యాయుడు డబ్ల్యూ ఈ ఓ ఫౌండర్ షేక్ మహమ్మద్ పాషా, శ్రీరంగం సంపత్. పాల్గొన్నారు.

## విద్యా భాండాగారం ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు

**మంత్రి పొంగులేటి**



**కురవి డిసెంబర్ 8 తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ శంకుస్థాపన డోర్నకల్ నియోజకవర్గం కొరవి మండల పరిధి కందికొండ ప్రాంతంలో ఆదివారం రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రనాయక్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో విద్యా,వైద్యానికి పెద్దపీట వేస్తున్నారని తెలియజేశారు. కార్పొరేటు పాఠశాలలకు దీటుగా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఉండబోతున్నట్లు తెలిపారు. విశాలమైన 26 ఎకరాల విస్తీర్ణంలో అన్ని విద్యాలయాలు ఒకే చోట ఉండనున్నట్లు తెలిపారు. చదువుతో స్పృహ,క్రీడలు, పాటు సామాజికప్రతి క్యాంపస్లో తరగతి గదులు, ల్యాబొరేటరీలు కాకుండా.. కంప్యూటర్ సెంటర్, లైబ్రరీ, ఆడిటోరియం, ఇండోర్ స్పోర్ట్స్, క్రికెట్, ఫుట్బాల్ మైదానాలు, బాస్కెట్బాల్, వాలీబాల్, టెన్నిస్ కోర్టులు,ఔట్డోర్ జిమ్, థియేటర్, ల్యాండ్స్కేప్ కోర్టులు వంటి అధునాతన సౌకర్యాలు కూడా ఉండనున్నాయని తెలిపారు. ఇది ప్రజల ప్రభుత్వం.. ప్రజా అవసరాలకు అనుగుణంగా పనిచేస్తున్న ప్రభుత్వం అని అన్నారు. ప్రతి ఇంట విద్య కుసుమాలు, విరబూయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే మురళి నాయక్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, తదితరులున్నారు. అధికారులు

## బాధితుడికి ఈగ మల్లేశం పరామర్శ,ఆర్థిక సహాయం



**వర్ధన్నపేట ప్రతినిధి,08డిసెంబర్(తరంగాలు):**
వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన నాగెల్లి సురేష్ అనారోగ్యంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి నాగెల్లి సురేష్ ను పరామర్శించి,ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు. కేంద్ర ఖాదీ చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం తో పాటు వరంగల్ మాజీ డిప్యూటీ మేయర్ కక్కే సారయ్య, సీనియర్ నాయకులు సిలువేరు కుమార స్వామి, వర్ధన్నపేట కౌన్సిలర్ తోటకూరి రాజమణి, నాయకులు తుమ్మల యాకయ్య, కరిమిళ్ళ సంపత్ రావు, సిలువేరు రాజు, రాజాలు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు...



**కూకట్ పల్లి డిసెంబర్ 8(తరంగాలు):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందిస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. ఆదివారం బాలానగర్ డివిజన్ లోని ఫిరోజ్ గూడలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న సందర్భంగా గత రెండు రోజులుగా కార్యకర్తలు, నాయకులు బస్తీల్లో, కాలనీల్లో కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రచారం చేశామన్నారు. గడప గడపకు కాంగ్రెస్ నినాదంతో ఎంతో ఉత్సాహంగా ఇంటింటికి తిరిగినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ఎలాగైతే పనిచేసామో అదేవిధంగా నేడు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నట్లు తెలిపారు. స్థానిక ప్రజల్లోనే కాకుండా కాంగ్రెస్ కార్యకర్తల్లో సైతం రెట్టింపు ఉత్సాహం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న, మధు మోహన్, గజనంద్ శేఖర్, జెల్లా శివ, రామ్మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారికలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది

**ఉచిత బస్సు, సబ్సిడీపై వంటగ్యాస్ మహిళా వికాసానికి దోహదపడుతుంది.**


**ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి**



**మేడ్చల్ డిసెంబర్ 8(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పలు పథకాలు దేశానికి దిశా దశ నిర్దేశిస్తూ ఆదర్శంగా మారే పరిస్థితి ఉందని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు.మేడ్చల్ నియోజకవర్గంలోని ఘట్కేసర్ 407 , మేడ్చల్ మున్సిపాలిటీలో 177 ఇలా 584 మంది లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులతో కలిసి రూ.5 కోట్ల 90 లక్షల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ఉచిత బస్సు సౌకర్యం దేశంలో ఎక్కడ లేని విధంగా లక్షలాది మంది మహిళల అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. అలాగే ఆరు గ్యారెంటీలలో భాగంగా సబ్సిడీపై అందిస్తున్న వంట గ్యాస్ 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు సరఫరా రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ లాంటివి రాష్ట్రంలో గొప్పగా అమలై దేశంలోని అన్ని రాష్ట్రాలు అనుసరించే స్థాయికి వచ్చాయన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు మద్దతు ధర సక్రమంగా అందిస్తూ వ్యవసాయాన్ని పండుగ చేస్తుందని తెలిపారు.

## శ్రీ నాగేంద్ర స్వామి ఆలయ భూమి పూజలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**- ప్రజల విరాళాలతో ఆలయ నిర్మాణం**





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** మిర్యాలగూడ పట్టణంలోని బాపూజీ నగర్ లో శ్రీ నాగేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక అతిథిగా హాజరై, ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంలో నూకల వేణుగోపాల్ రెడ్డి, చిలుకూరి బాలు, గుడిపాటి నవీన్ కలిసి ఆలయ నిర్మాణానికి రూ. 1,16,000 విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఈ ఆలయం పల్లె ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను తీర్చడంతోపాటు గ్రామానికి మానసిక ప్రశాంతతను అందిస్తుంది. ఇలాంటి పనులకు ప్రతిసారి సహకరించడానికి నేను సిద్ధంగా ఉంటాను అని తెలిపారు

# బోరంపల్లిలో జరిగే 5 వ బహుజనుల జ్ఞాన జాతరను విజయవంతం చేయాలి

**-ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరణ**



**చెన్నూర్, డిసెంబర్ 08. (తరంగాలు)** జనవరి 1, 1818న మూడు రోజుల పాటు భీమా కోరేగం యుద్ధంలో విజయం పొద్ది ఎంతో స్ఫూర్తి నింపిన రోజును “శౌర్య దివాస్ గా” జరుపుకుంటూ, అదే రోజు సావిత్రి భాయ్ పూలే & జ్యోతిరావు పూలే దంపతులు మొట్టమొదటి సారిగా మహిళల కోసం విద్యాలయాలు ప్రారంభించి, విద్యను ప్రాథమిక హక్కుగా ప్రకటించారు. జనవరి 3న సావిత్రి భాయ్ పూలే జయంతిని పురస్కరించుకొని, బొరంపల్లి గ్రామంలో గత 5 సంవత్సరాల నుంచి బహుజనుల జ్ఞాన జాతరను జరుపుతున్నాం. ఇప్పుడు 5వ బహుజనుల జ్ఞాన జాతర పోస్టర్ ఆవిష్కరణ కోసం వచ్చినా వారందరికీ ధన్యవాదాలు, తెలుపుతూ, ఈ కార్యక్రమంలో 5వ బహుజనుల జ్ఞాన జాతర నిర్వహణ కమిటీ అధ్యక్షులు గోమాస రాజసమ్ములు, ఉప అధ్యక్షులు కొండగుర్ల మల్లేష్, ప్రధాన కార్యదర్శి దాగం వొలి హైదర్, ప్రచార కార్యదర్శి గోమాస రాజబపు, కమిటీ సభ్యులు జాడి రాజాసమ్ములు, దుర్గం తిరుమలరాజు, జాడి తిరుపతి, గణేష్, మధుకర్, దుర్గం సుష్మ, గోమాస సందీప్, కోండగుర్ల రజినీకాంత్, పాల్గొన్నారు. జాతరలో భీమా కొరేగం స్థూపం రూపకర్త గోమాస సారయ్య, పాల్గొన్నారు. అదే విధంగా పోస్టర్ ఆవిష్కరణ మీటింగ్ కిసమత సైనిక దల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గం సిద్ధార్థ్ రమూర్తి, నేతకాని సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, తెలంగాణ నేతకాని మాహార్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, దుర్గం ఎల్లయ్య, కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా కార్యదర్శి దూర్కే మోహన్, నేతకాని సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు, దుర్గం స్వామి, బోడేంకి చందు, బోస్, కనకరాజు, జయరాజు, ఎంపీపీ రాజుమల్లు, కుమ్మరి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభకార్యాలలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు





**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** వేములపల్లి మండలంలో పలు శుభకార్యాలకు హాజరైన మాజీ ఎమ్మెల్యే & బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహ రెడ్డి తో కలిసి చిన్నారులను మరియు నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆదివారం రావులపెంట గ్రామానికి చెందిన శీలం గోవర్ధన్ మరియు కానిస్టేబుల్ కూతురు 3వ పుట్టినరోజు వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.అదే విధంగా, చింతపల్లి రోడ్డు బండి ఫంక్షన్ హాల్ లో వేంకటేశ్వర రావు కూతురి ఎంగేజ్ మెంట్ కార్యక్రమం, అలాగే ఎస్పీ ఫంక్షన్ హాల్ లో కనమంత రెడ్డి అశోక్ రెడ్డి కుమారుడి వివాహ వేడుకలు నిర్వహించారు.ఈ శుభకార్యాలకు హాజరైన నల్లమోతు భాస్కర్ రావు, పుట్టిన రోజు వేడుకలో చిన్నారిని, ఎంగేజ్ మెంట్ కార్యక్రమంలో కాబోయే వధూ వరులను, మరియు ఎస్పీ ఫంక్షన్ హాల్ లో నవ దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, యడవెల్లి శ్రీనివాస రెడ్డి, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, జేరిపోతుల రాములు గౌడ్, వింజం శ్రీధర్, వెంకటేశ్వర్లు, జగన్, గంగుల బిక్షం, చంద్రయ్య, తయారీ సైదులు, శివారెడ్డి, కత్తుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి

**-కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్న పట్టించుకోరా**

**-ప్రభుత్వ స్కూళ్లలో ఫుడ్ పాయిజన్ అయి అనారోగ్యం బారిన పడుతున్న విద్యార్థులు**

**-విద్యాశాఖ పై ముఖ్యమంత్రి సమీక్ష చేయాలి**

**-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి బీసీ నేత లింగంగౌడ్ విజ్ఞప్తి**

**హైదరాబాద్ డిసెంబర్ 8(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయినప్పటికీ విద్యాశాఖకు మంత్రిని నియమించకపోవడం విద్యావ్యవస్థలో అనేక లోపాలకు ఆస్కార ఏర్పడిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ అన్నారు,కార్పొరేట్ విద్యా సంస్థలైన శ్రీ చైతన్య, నారాయణ కళాశాలలో విద్యార్థులను మానసికంగా హింసించి విద్యార్థులను



పొట్టన పెట్టుకుంటున్న కార్పొరేట్ విద్యాసంస్థలను తెలంగాణలో రద్దు చేయాలిని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగం గౌడ్ డిమాండ్ చేశారు.విద్యాశాఖకు వెంటనే మంత్రి నియమించి విద్యావ్యవస్థను తెలంగాణలో గాడిన పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారికి జాజుల లింగం గౌడ్ విజ్ఞప్తి చేశారు గురుకుల, సంక్షేమ హాస్టల్లు, జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యత లేని కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులు ఫుడ్ ఫయిజాన్ తో అస్వస్థకు గురవుతున్నారు, కావున ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు స్పందించి విద్యాశాఖ పై సమీక్ష నిర్వహించి వెంటనే శాఖ మంత్రి నియమించి విద్యావ్యవస్థలో జరుగుతున్న లోపాలను చక్కదిద్దాలని వారు కోరారు, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యా వ్యవస్థ పైన ప్రభుత్వ విద్యలో జరుగుతున్న లోపాలను సరిదిద్దాలని రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పిలుపునివ్వడానికి వెనుకాడబోమని వారు హెచ్చరించారు.జాజుల లింగం గౌడ్ రాష్ట్ర కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం

# ఎమ్మార్పిఎస్ అధ్యక్షునికి ఘన సన్మానం...

**తిమ్మాపూర్ డిసెంబర్ 8(తరంగాలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల ఎమ్మార్పిఎస్ అధ్యక్షులుగా ఇటీవల నియామకమైన అలవాల సంపత్ ను న్యాయవాది,బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి శాలువాతో సన్మానం చేసి, మిఠాయిల పంపిణి నిర్వహించారు.ఆదివారం రామక్రిష్ణకాలనీ లోని బీజేపీ మండల అధ్యక్షుని నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో గ్రామంలోని కార్యకర్తలు పాల్గొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆర్డినెన్స్ జారీచేసి మాదిగ జాతికి న్యాయం చేసేలా పోరాడేందుకు ఎల్లవేళలా సహకరిస్తానని పేర్కొన్నారు.30 ఏళ్లుగా వర్గీకరణ కోసం పోరాడుతున్న మంద కృష్ణ పోరాటానికి కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఊరట



కల్పించిందని పేర్కొన్నారు.జాతి ప్రయోజనాల దృష్ట్యా సహకరించిన పార్టీలకు ప్రజలు మద్దతుగా ఉండాలని కోరారు.మండల వ్యాప్తంగా ఎమ్మార్పిఎస్ కమిటీలను బలోపేతం చేసి,ప్రభుత్వాలు ఇచ్చే సంక్షేమ ఫలాలకోసం పోరాడాలని అన్నారు. ఎమ్మార్పిఎస్ ముఖ్య నాయకులు అలవాల అనిల్, దావు అనిల్, రమేష్,శ్రీనివాస్,తడ్కపల్లి సాయి,వంశీ,అజయ్, సంపత్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాలకు మంచి స్పందన





**-రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ కర్ణన్**






**హైదరాబాద్ డిసెంబర్ 8(తరంగాలు):** ప్రజా పాలన -ప్రజా విజయోత్సవాలు ఉత్సవంలో భాగంగా ఈనెల 7నుంచి 9 వరకు జరిగే ప్రభుత్వ కార్యక్రమాలలో ట్యాంక్ బండ్ నెక్లెస్ రోడ్ పీపుల్ ప్లాజా సెక్రటేరియట్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఉచిత వైద్య శిబిరాలు మొత్తం 21 ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ కమీషనర్ ఆర్ వి కర్ణన్ తెలిపారు, వైద్యాధికారులు ,పారామెడికల్ సిబ్బంది మొత్తం 125 పాల్గొంటున్నారు .అన్ని రకాల మందులు ,అత్యవసర మందులు ఉంచడం జరిగింది ప్రతిరోజు ఉదయం 12 గంటల నుండి కార్యక్రమం పూర్తి అయ్యేంతవరకు ఉచిత వైద్య శిబిరాలు కొనసాగుతున్నాయి ప్రతి ఉచిత వైద్య శిబిరం దగ్గర ఒక 108 అంబులెన్స్ మరియు వైద్య ఆరోగ్యశాఖ హైదరాబాద్ అంబులెన్సు ఉంచడం జరిగింది. ఈ నెల 7, 8 ఆదివారం వరకు ఉచిత వైద్య శిబిరాలను ఆర్.వి.కర్ణన్ ఐఏఎస్ ,కమిషనర్ ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ మరియు డాక్టర్ రవీంద్ర నాయక్ , డైరెక్టర్ ప్రజా ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ తెలంగాణ సందర్శించి సందర్శకులకు అందుకున్న సేవల గురించి , సిబ్బంది, మందుల వివరాలు సమీక్షించి పలు సూచనలు చేశారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ ఇంచార్జ్ జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి హైదరాబాద్ డాక్టర్ తుకారం డిఎంహెూఓ ఖైరతాబాద్, డాక్టర్ పి చంద్రశేఖర్ ,డిఎంహెూఓ ఎల్బీనగర్ ,డాక్టర్ రఘునందన్ స్వామి, డిఎంహెూఓ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ,డాక్టర్ పద్మజ ప్రిన్సిపల్ ఆర్ హెచ్ & డబ్ల్యుటిసి హైదరాబాద్ డాక్టర్ వి రాజశేఖర్, ప్రిన్సిపాల్ రీజినల్ ట్రైనింగ్ సెంటర్ .(ఫిమేల్) హైదరాబాద్ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అమర్ సింగ్ ,జాయింట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, సీనియర్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సాయిబాబా, డాక్టర్ మురళీధర్, డాక్టర్ జయశ్రీ,డాక్టర్ హేమలత మరియు జిల్లా మాస్ మీడియా అధికారి జే రాములు పాల్గొని నిరంతరం వైద్య శిబిరాల పర్యవేక్షణ చేశారు ఈ శిబిరాలలో వైద్య అధికారులు వైద్య సిబ్బంది మరియు ఇతర సిబ్బంది,జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి, హైదరాబాద్ తదితరులు పాల్గొన్నారు,

# నూతనంగా ఉద్యోగాలు పొందిన గౌడ్ బిడ్డలకు "గోపా" ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఘన సన్మానం





**ఖమ్మం డిసెంబర్ 8(తరంగాలు):** ఆదివారం రోజున ఉ 11 గంటలకు ఖమ్మం జిల్లాలో గౌడ్ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( గోప) ఆద్వర్యంలో జిల్లా లో నూతనముగా గవర్నమెంటు ఉద్యోగం పొందిన గౌడ బిడ్డలకు ఆత్మీయ సన్మాన సమ్మేళన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గోపా కమిటీ తరఫున రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బండి సాయన్న గౌడ్ హాజరై సభను ఉద్దేశించి. మాట్లాడుతూ ఆర్ధికంగా ఎంత ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పటికిని తల్లి తండ్రులు గాని, విద్యార్థులు గాని అవి అవరోధాలుగా భావించకుండా ఉన్న అవకాశాలను, గవర్నమెంట్ హాస్టల్స్ గాని, కమ్యూనిటీ పరంగా అందించే ఎన్నోరకాల



అవకాశాలను అందిపుచ్చుకుని చదువులో రాణించినట్లైతే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాదించడం ఏ మాత్రం కష్టతరమైన పని కాదు అనే సందేశాత్మక మైన సందేశాన్ని అందించి యువతను ప్రేరేపించడం జరిగినది. ప్రధాన కార్యదర్శి గౌడిశాల వెంకట శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి రామక్రిష్ణ గౌడ్,చెక్కిళ్ల మధుసూదన్ గౌడ్ కార్యనిర్వహక కార్యదర్శులు యల్మకంటి మీరయ్య గౌడ్, గూడేపూరి సాయి వేణు గౌడ్ లు పాల్గొనడం జరిగింది. జిల్లాకు చెందిన మాజీ ఎం ఎల్ సి బాలసాని లక్ష్మినారాయణ గౌడ్, గోపా జిల్లా అధ్యక్షులు గుడిద శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మరికంటి వెంకటేశ్వర్లు గౌడ్, కోశాధికారి మధు గౌడ్, ఉపాధ్యక్షులు తోడేటి దుర్గా ప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షురాలు తిరుపతమ్మ గౌడ్, కార్యనిర్వహక కార్యదర్శి సింగం జనార్ధన్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు హాజరై నూతనంగా ఉద్యోగాలు పొందిన వారినే కాకుండా నిరుద్యోగులకు కూడా ఎన్నోరకాల అవకాశాలను సూచనలు సలహాలు సూచించడం జరిగినది.

# కాంగ్రెస్ పాలనలో గురుకులాలు అధ్వానం..

**-భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు...**

**కూకట్ పల్లి డిసెంబర్ 8(తరంగాలు):** కాంగ్రెస్ ప్రభుత్వంలో గురుకులాలు అధ్వానంగా తయారయ్యాయని భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు అన్నారు. రాష్ట్రంలో దగాకోరు కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ విద్యా వ్యవస్థని, విద్యార్థుల జీవితాలను ఆగం చేస్తున్న నేపథ్యంలో విద్యార్థుల రక్షణ కొరకు మాజీ మంత్రి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్, రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం చేపట్టిన గురుకులాల బాట కార్యక్రమంలో భాగంగా గత వారం రోజులుగా మేడ్చల్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలను బిఆర్ఎస్వి నాయకులు సందర్శించారు.




ఈ నేపథ్యంలో ఆదివారం శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ మాధవరం నగర్ కాలనీలోని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పార్టీ కార్యాలయంలోని పత్రికా సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి ఎన్నో సౌకర్యాలు కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పర్యవేక్షణ లేకపోవడంతో అధ్వానంగా మారాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న శైలి సరైనది కాదని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే నిర్లక్ష్యాన్ని వీడి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి నాయకులు వి.అశ్వంత్ కుమార్, మేడ్చల్ ఇంచార్జ్, దండుగుల అఖిల్, కుత్బుల్లాపూర్ అధ్యక్షుడు జిల్లా, స్టేట్ నాయకులు, వరికుప్పల వాసు, ముద్దంగుల ఎల్లేష్ మేడ్చల్ -మల్కాజిగిరి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# మోకాళ్లతో గుట్ట ఎక్కి మొక్కులు చెల్లించుకున్న భక్తులు





**రామన్నపేట డిసెంబర్ 8(తరంగాలు):** నల్లగొండ జిల్లాలోని నార్కట్ పల్లి మండలం పరిధిలోని చేర్వుగట్టు గ్రామంలో కొలువుదీరిన శ్రీ జడల పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానం లో ఆదివారం నాడు శివుడి పరమభక్తుడు రామన్నపేట మండలం, నీర్నెంల గ్రామానికి చెందిన కొయ్యవర బాలకృష్ణ శ్రావణి దంపతులు ఇద్దరూ కలిసి శివుడి పై భక్తి తో కోరికలు కోరగా నెరవేరిన నమ్మకంతో ఆదివారం నాడు దంపతులు గుట్టపైకి మోకాళ్ళ మీద నడుచుకుంటూ పైకి ఎక్కి స్వామి వారికి మొక్కులు చెల్లించుకుని, అభిషేకం చేసి స్వామి వారికి ప్రత్యేక పూజల నిర్వహించారు.

# పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ ని నిర్మించాలి.

**సిపిఎం డిమాండ్.**



**రామన్నపేట డిసెంబర్ 8(తరంగాలు):** రామన్నపేట మండల ఈనెల 15. 16. 17. న. చౌటుప్పల్ లో జరిగే మహాసభలు జయప్రదం కై మండల కేంద్రంలో . సిపిఎం ఇంటింటా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు .టౌన్ కార్యదర్శి మునుకుంట్ల లెనిన్ మాట్లాడుతూ ,పద్మశాలి కాలనీలో వాటర్ ట్యాంక్ ను నిర్మాణం చేయాలి కాలనీ ప్రజల సమస్యలు పరిష్కరించాలినీ సుమారు 600 జనాభా కలిగి ఉన్న కాలనీలో నీటి కొరత తీవ్రంగా ఉందని, ఆయన అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడం కోసం వెంటనే వాటర్ ట్యాంక్ ని నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఈ కాలనీ వాసులు అందర్నీ కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాల్లో కాలిని కార్యదర్శి అప్పం లింగస్వామి. మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, గాదె నరేందర్, పల్లె సత్యం, బి సత్యం, కుందూరు వెంకటేశ్వర్, బోళ్ళ వెంకన్న, అప్పం సంతోష్, గంజి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా గుడ్ల అర్జున్



**రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 8(తరంగాలు):** గత సెప్టెంబర్ నెల లో జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో తుర్కయంజాల్ గ్రామానికి చెందిన గుడ్ల అర్జున్ రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గా విజయం సాధించి తన చరిస్మాను నిరూపించుకున్నారు ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ ఏ పార్టీలో లేని విధంగా కాంగ్రెస్ పార్టీలో ఓటింగ్ ద్వారా యువ నాయకులను ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు గత 15 సంవత్సరాలగా పార్టీని నమ్ముకొని పని చేస్తున్న తనకు మద్దతు తెలిపి, ఓటు వేసిన యువతి, యువకులందరికి అలాగే తనకు మద్దతుగా ఉండి ప్రోత్సహన్ని అందించిన పార్టీ నాయకులందరికి ధన్యవాదములు తెలియజేసారు, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేస్తానని స్పష్టం చేసారు అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతీ నిరుపేద కుటుంబానికి అందేవిధంగా కృషిచేస్తానని తెలిపారు

## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి



**శంకర్‌పల్లి డిసెంబర్ 8(తరంగాలు):** శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అభిషేకాల అనంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి మాట్లాడుతూ పురాతనమైన శివాలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయ చైర్మన్ గోపాల్ రెడ్డి వారిని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, అన్నదాన చైర్మన్ దర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వప్న మోహన్, ఆలయ అర్చకులు ప్రమోద్, గోపాల్, మాజీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఉన్నారు.

## ఘనంగా సాయిబాబా రథోత్సవం...



**భద్రాచలం:డిసెంబర్ 8(తరంగాలు):** భద్రాచలం శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయి మాలదారులచే రథోత్సవం శ్రీ సాయిబాబా మందిరము లో ఆదివారం కన్నుల పండగల వైభవంగా సాయినామస్మరణంతో సాగింది. బాబా ఆలయం నుండి ఊరేగింపుగా బాణసంచాతో గోదావరికి బాబా వారి ఉత్సవమూర్తిని తీసుకువెళ్లి గోదావరిలో చక్రస్థానం, అభిషేకం చేయించి మరల ఆలయానికి తీసుకువచ్చారు. బాబా మాల ధరించిన భక్తులు భక్తిశ్రద్ధలతో సాయి నామ జపం చేస్తూ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసం అనంతరం సాయిబాబా మాల వేసుకునే భక్తుల ప్రత్యేక ఊరేగింపు ఒంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గురువారం అన్నదానం తో పాటు మాల ధరించిన బాబా భక్తులకు నిత్య అన్నదాన అవకాశాన్ని కూడా కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు మాగంటి శ్రీనివాస వరప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్ సభ్యులు అబ్బినేని శ్రీనివాసరావు, గొర్ల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలు మరువరాదు

**-ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**





**నారాయణఖేడ్,డిసెంబర్ 8(తరంగాలు):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా 6వ సభలు ఆదివారం నారాయణఖేడ్ లోని సాయిబాబా ఫంక్షన్ హాలులో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ..మాజీ ఎమ్మెల్సీ,ప్రొఫెసర్ నాగేశ్వర్ రావ్ తనకు ఎనలేని గౌరవమన్నారు. ఉపాధ్యాయులు సమాజ మార్పులో, విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్దే మార్గదర్శకులు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వేలాది ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసిందని,ప్రభుత్వ పాఠశాలలలో స్వీపర్లు లేకపోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్, గ్రామపంచాయతి కార్మికులచేత పాఠశాలలు శుభ్రంచేసేవారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ పాఠశాలలో స్కావేంజర్లను ఏర్పాటు చేసింది అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతీ నెల ఒకటవ తేదీనే ఉద్యోగులకు వేతనాలు అందజేస్తుంది అన్నారు. ఉపాధ్యాయులు హక్కులతో పాటు బాధ్యతలు మరిచిపోరాదు అన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్స్, ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలి






**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 8(తరంగాలు):** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మేడ్చల్ జిల్లా శాఖ కార్యవర్గ సమావేశం బౌరంపేట పాఠశాలలో ఆదివారం జరిగింది. అనంతరం ధర్మాగ్రహ దీక్షలో భాగంగా ఈనెల 17న జరిగే ఇందిరా పార్క్ వద్ద మహా ధర్నా కార్యక్రమం యొక్క పోస్టర్ను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్స్, ఉపాధ్యాయులకు రావలసిన నాలుగు డిఏలు వెంటనే విడుదల చేయాలని, పిఆర్సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మీనారాయణ, గడప నవీన్ తో పాటు సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మోడీ గారి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్, ఉప్పరి సురేందర్, గోపాల్ ,వెంకటరమణ, వెంకటేష్, మల్లికార్జున పాల్గొన్నారు.

# పోలీసుల దాడిలో 11 మంది పేకాటరాయుళ్ల అరెస్టు






**-ప్రసన్న కుమార్, మెదక్ డిఎస్పి.**
**-రూ.49 వేల రూపాయల నగదు.**
**-రూ .12 లక్షల క్యాసినో క్రైన్స్ స్వాధీనం.**
**-పరారీలో ఇద్దరు నిర్వాహకులు, రెస్ట్ హౌమ్ యజమాని.**
**-అసాంఘిక కార్యకలాపాల నిర్వహణపై సమాచారం ఇస్తే కఠిన చర్యలు.**





**మెదక్ జిల్లా డిసెంబర్ 8(తరంగాలు):** కొల్చారం మండలం అప్పజపల్లి శివారులోని ఏడుపాయల కురువ గడ్డ సమీపంలోనున్న వనదుర్గ రెస్ట్ హౌమ్ పై ఆదివారం తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు కొల్చారం ఎస్ఐ మొహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో పోలీసులు చేసిన దాడిలో భారీ నగదు, క్యాసినో కాయిన్స్ స్వాధీనం చేసుకున్నట్లు మెదక్ డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. ఆదివారం సాయంత్రం కొల్చారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూమి తనకా పెట్టి ఏడుపాయల శివారులో జూదమాడుతూ డబ్బులు పోగొట్టుకుంటున్నారని వచ్చిన ఫిర్యాదు మేరకు కొల్చారం పోలీసులు శనివారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆదివారం తెల్లవారుజామున ఒకటిన్నర గంటలకు కొల్చారం ఎస్ఐ మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో వన దుర్గ రెస్ట్ హౌమ్ పై దాడి నిర్వహించగా ఈ సంఘటనలో రూ.49, 190 రూపాయల నగదు, వివిధ నంబర్లతో కూడిన రూ .12 లక్షల విలువగల క్యాసినో కాయిన్స్, పది మొబైల్ ఫోన్లు, 8 పేకాట సెట్స్, ఒక క్యాష్ కౌంటింగ్ మిషన్, రెండు కార్పెట్లు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి తెలిపారు. ఈ సంఘటనలో పీకటం నిర్వాహకులు వెంకటరెడ్డి, సంతోష్ సింగ్ , వీరికి సహకారాలు అందిస్తున్న రెస్ట్ హౌమ్ నిర్వాహకుడు పరారీ అయినట్లు డిఎస్పి తెలిపారు. ఈ సంఘటనలో మెదక్, మంచిర్యాల, హైదరాబాద్ ప్రాంతాల చెందిన 11 మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు జరిగినట్లు సమాచారం తెలిస్తే 100 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని డి.ఎస్.పి ప్రసన్నకుమార్ తెలిపారు. సమాచారం ఇచ్చిన వ్యక్తి వివరాలు గోప్యంగా ఉంచి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అడ్డుకుంటామని తెలిపారు. పోలీసుల దాడిలో పట్టుబడ్డ 11 మంది వ్యక్తులలో కొంతమంది వ్యక్తులు భూమి తనకా పెట్టి అప్పులు తీసుకొచ్చి జూదం ఆడుతున్నట్లు విచారణలో తమ దృష్టికి వచ్చిందని. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాల వల్ల వ్యక్తులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఏర్పడుతున్నాయని




ఇలాంటి సంఘటనలు ఇకముందు జరగకుండా కఠినంగా వ్యవహరించాలని కొల్చారం ఎస్సై ఆదేశించారు. ఏడుపాయల కురవగడ్డ రెస్ట్ హౌమ్లలో వేబిచారం తోపాటు పేకాట లాంటి అసాంఘిక కార్యకలాపాలు నిత్యం జరుగుతున్నట్లు స్థానిక విలేకరులు డిఎస్పి దృష్టికి తీసుకెళ్లగా అలాంటివి జరగకుండా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి, కొల్చారం ఎస్సై మహమ్మద్ గౌస్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంగురంగుల బ్రోచర్లతో ఫార్మ్ ల్యాండ్ మోసాలు










**-విఐపిలు, సెలబ్రిటీలతో ప్రచారం**
**-భూమి ఒకచోట విక్రయం మరోచోట**

**నారాయణఖేడ్,డిసెంబర్ 8(తరంగాలు):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రతీ ఫార్మ్ ల్యాండ్ లు మరియు నీమ్జ్ బోరో మనఊరు వెంచర్ యజమానులు వినియోగదారులను ఆకర్శించడానికి సామాజిక మాద్యమాలతో పాటు కలర్ ఫుల్ బ్రోచర్లను తయారుచేసి కొనుగోలుదారులను బుట్టలో వేసుకుంటున్నారు.వాక్చాతుర్యం గల వారిని డైరెక్టర్,మార్కెటింగ్ మేనేజర్లు, సూపర్వైజర్లుగా నియమించి వారికి వేలు,లక్షలల్లో వేతనాలు ఇస్తూ గుంటల భూమిని కొనుక్కోవడానికి వచ్చే వారితో ఇంగ్లిష్ లో మాట్లాడిస్తూ బుట్టలో వేసుకుంటున్నారు యాజమాన్యం. ఒక్కసారి మా ఫార్మ్ ల్యాండ్ కు విచ్చేయండి అంటూ పదేపదే కస్టమర్ల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని ఫార్మ్ ల్యాండ్ వద్దకు తీసుకోచ్చి వారి బ్రెయిన్ ను బాగా కడిగి చివరికి గుంటల భూమిని కొనుక్కునేలా చేస్తున్నారు.ప్రతీ ఆదివారం సైట్ వద్ద టెంట్లు,మాంసాహారంతో భోజనాలు ఏర్పాటు చేసి వారిని ఋణపడి ఉండేలా చేస్తున్నారు.రైతుబంధు, రైతుభీమా పథకాలు వర్తిస్తాయని,20,30 ఫీట్ల అంతర్గత రోడ్లు, నిమ్జ్ కు మరియు విమానాశ్రయానికి అతి సమీపంలో అంటూ,స్విమ్మింగ్ పూల్స్,చిల్డ్రన్స్ పార్క్, వీకెండ్ సౌకర్యాలు అంటూ,3నుండి 10 ఏళ్ళు తమ ఆధీనంలో ఉంచుకొని వచ్చిన లాభాలను పంచుతామని పెద్ద పెద్ద బోర్డులు మరియు బ్రోచర్లతో ప్రచారం నిర్వహిస్తున్నారు. గుంట నుండి 5 గుంటల చొప్పున భూములు అమ్ముతూ, పండగలకు ఆఫర్లు, బహుమతులు, లక్కీడ్రాలు అంటూ కొనుగోలుదారులను ఆకర్షిస్తూ భూములు కొనుక్కునేలా చేస్తున్నారు. మరికొందరు ఫార్మ్ ల్యాండ్ యజమానులు సెలబ్రిటీలతో,ప్రజాప్రతినిధులతో, నాయకులతో బ్రోచర్లు విడుదల చేయడం, ఫోటోలు దిగి వాటిని సామాజిక మాద్యమాలు, పత్రికలలో వచ్చేలా చేసి మాకు నాయకుల అండదండలు ఉన్నాయంటూ ప్రచారం నిర్వహించుకుంటున్నారు. మరికొన్ని ఫార్మ్ ల్యాండ్ల యజమానులు తట్టేడు మట్టివేసి,కనీసం రోడ్డు సౌకర్యం లేకున్నా బ్రోచర్లలో తార్ రోడ్లు చూపిస్తూ స్థలం వద్దకు రాకుండానే భూమిని అమ్ముతున్నారు. ఇంకొన్ని ఫార్మ్ ల్యాండ్ల యజమానులు అక్కడక్కడ కొన్ని చోట్ల ఫార్మ్ ల్యాండ్లు ఏర్పాటు చేసి లెవల్ గా ఉన్న భూములను చూపించి లోయలలో, గుట్టలలో,కొండలలో ఉన్న భూములను రిజిస్ట్రేషన్ చేసిస్తున్నారు. భూమిని కొనుక్కున్న వారు నిజం తెలుసుకొని వారిని నిలదీస్తే మాకు పెద్దపెద్ద నాయకులతో సంబంధాలు, పరిచయాలు ఉన్నాయంటూ ఫోటోలు చూపించి భయబ్రాంతులకు గురిచేస్తున్నారు. కొనుగోలుదారులందరు స్థానికేతరులు మరియు ఉద్యోగులు కావడం వల్ల ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. నియోజకవర్గంలో సుమారు 40 రకాల ఫార్మ్ ల్యాండ్ల యజమానులు అందరూ తమ భూములు అమ్ముకోవడానికి, ఆకర్శించడానికి రంగురంగుల బ్రోచర్లతో కొనుగోలు దారులను మోసం చేస్తున్నారన్నా మాట వాస్తవం.ఇప్పటికైనా రెవిన్యూ, పోలీస్, ఇరిగేషన్, భూగర్భ జల శాఖల అధికారులు జోక్యం చేసుకొని ఫార్మ్ ల్యాండ్ల యజమానులపై చర్యలు తీసుకోవాలని బాధితులు,ప్రజలు కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతం ప్రభుత్వం కృషి చేయాలి,





**-రాజ్యాంగ మౌలిక విధానం,లౌకిక తత్వాన్ని కాపాడాలి**

**నారాయణఖేడ్,డిసెంబర్ 8(తరంగాలు):** తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయ నియామకాలు ,మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పించడాన్ని స్వాగతిస్తున్నామని టిఎస్ యూటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కె.జంగయ్య అన్నారు. టిఎస్ యుటిఎఫ్ జిల్లా 6వ మహాసభలు ఆదివారం నారాయణఖేడ్ లోని సాయిబాబా ఫంక్షన్ హాలులో అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా సంఘం జెండాలను జిల్లా అధ్యక్షులు అశోక్ మరియు అబ్దుల్లాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షక అధికారులైన డిఈఓ, డిప్యూటీ డిఈవో,ఎంఈఓ పోస్టులు చాలా జిల్లాలు, నియోజకవర్గాలలో ఖాళీగా ఉన్నాయని వాటిని వెంటనే భర్తీ చేయాలని,ప్రతి ప్రాథమిక పాఠశాల తరగతికి ఒక గది,తరగతికొక ఉపాధ్యాయుడు ఉండే విధంగా ప్రభుత్వం తీర్చిదిద్దాలని,అర్బన్ ఏరియాల్లో జనాభా పెరిగి,కాలనీలు విస్తరిస్తున్న కూడా కొత్త పాఠశాలలు ప్రారంభించకపోవడం జరుగుతుందని, వెంటనే కొత్త పాఠశాలలను అర్బన్ ఏరియాల్లో ఏర్పాటు చేయాలని,తద్వారా ప్రాథమిక పాఠశాలల అభివృద్ధి విద్యారంగా పురోగతికి బాటలు వేస్తుందని ఆవిధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.అనంతరం ప్రముఖ రాజకీయ విశ్లేషకులు ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ..భారత రాజ్యాంగ మొదటి సూత్రాలైన లౌకికవాదం, సామ్యవాదం భారతదేశ ఐక్యతను,ప్రతిష్టతను, అభివృద్ధిని చాటే అంశాలని వాటిని తొలగించాలని ఆలోచనలు చేయడం అభివృద్ధి నిరోధకాలవుతాయని తెలిపారు.భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 వసంతాలు గడిచిన సందర్భంగా సుప్రీంకోర్టు తీర్పు భారత రాజ్యాంగ మౌలిక లక్షణాలైనా లౌకికవాదం, సామవాదం తొలగించాలనే ఆలోచన చేయడం సరైంది కాదని వాటి మీద చర్చ కూడ జరపాల్సిన అవసరం లేదని తోసిప పుచ్చింది అన్నారు.ఉపాధ్యాయులు పుస్తక పఠనానికి దూరం కాకూడదని, నిత్య విద్యార్థులుగా అధ్యయనం పెంపొందించుకోవాలన్నారు.భారతదేశ భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది కాబట్టి ఆ గురుతర బాధ్యత నిర్వర్తించడానికి యుటిఎఫ్ సంఘం ఉపాధ్యాయులను ముందుండి నడిపిస్తుంది కాబట్టి అట్టి సంఘం బాటలో ఉపాధ్యాయులు నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వై.జ్ఞానమంజరి,జిల్లా అధ్యక్షులు కే.అశోక్ ప్రధాన కార్యదర్శి బి. సాయిలు, జిల్లా ఉపాధ్యక్షులు జే. కాశీనాథ్, ఎం.సువర్ణ, కోశాధికారి పి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శులు ఎం. అమరేశ్వరి, ఎం. శామయ్య,బి.సాయి తేజ,ఏషప్ప,కే. కృష్ణమూర్తి, ఎం.నరేష్, ఏ.జగన్మోహన్,ఎం. నరసయ్య,ఎండి. సంయోద్దీన్,ఎస్. ముకుంద్, కృష్ణంరాజు, కే.సుదర్శన్ నారాయణఖేడ్ బాద్యులు హరి సింగ్,జేసుదాస్, విట్టల్,శ్రీరామ్ నాయక్, శివకుమార్, రవికుమార్, మాణిక్యం, కృష్ణకుమారి, హనుమండ్లు, రాములు, నరసింహులు, సంతోష్, రవీందర్, స్వరూప రాణి, శశికళ,అరుణ,దివ్య పాల్గొన్నారు.

# చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే





**నారాయణఖేడ్,డిసెంబర్ 8(తరంగాలు):** నారాయణఖేడ్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, శాదిముభారక్ మరియు ముఖ్యమంత్రి సహాయనిది ద్వారా మంజూరైన చెక్కులను నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి లబ్దిదారులకు అందజేశారు.సిర్గాపూర్ మండలానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు 41,ముఖ్యమంత్రి సహాయనిధి 35 చెక్కులను,నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 72 చెక్కులను,పెద్దశంకరంపేట పరిధిలోని లబ్దిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి 42 చెక్కులను,కల్హేర్ మండల పరిధిలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, శాదిముభారక్ చెక్కులు 25, ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులు 11,నాగల్గిద్దా మండలంకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, శాదిముభారక్ 13,మనూర్ మండలంకు చెందిన లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, శాదిముభారక్ ద్వారా





32,ముఖ్యమంత్రి సహాయనిధి 23 చెక్కులను ఆయన అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందిస్తున్నాము అన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు 2,3 సంవత్సరాల వరకు కళ్యాణలక్ష్మి,షాది ముబారక్ చెక్కులను ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేశారు అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్,తాహెర్, పండరిరెడ్డి,సంగన్న, దీపక్ రెడ్డి,సిద్దారెడ్డి, వెంకట్ రెడ్డి,ఆకాశ్ రావ్,విజయ్ కుమార్, దత్తు,విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,శివాజీ పాటిల్,అశోక్, ఆనంద్, మధుసూదన్, నర్సాగౌడ్, సంగమేశ్వర్, సత్యనారాయణ, విట్టల్ తదితరులు పాల్గొన్నారు. నాయకులు యాదవ రెడ్డి,కృష్ణ,తేజ రావు,జమిల్, జైరాజ్, జ్ఞానేశ్వర్ పాటిల్,మదు, భూంగొండ, రమేష్, దేవదాస్,మోహన్ రెడ్డి,శ్యామ్ ముదిరాజ్, విఠల్,నరేందర్,జంగం రాములు, వీరాచారి, లక్ష్మయ్య, కృష్ణ మూర్తి, యేషప్ప, మాణిక్,సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్

**-అందరూ బాగుండాలని ఉద్దేశంతోనే హెల్త్ క్యాంప్... నారోజు కుమారస్వామి చారి**

**మహేశ్వరం డిసెంబర్ 8(తరంగాలు):** మహేశ్వరం నియోజకవర్గం బడంపేట్ మున్సిపల్ పరిధిలోని అల్మాస్ గూడాలో శ్రీశ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో లేబర్ ఇన్సూరెన్స్ కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికీ అంకిత స్వచ్ఛంద సంస్థ సహకారంతో సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు హెల్త్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు నారోజు కుమారస్వామి చారి మాట్లాడుతూ... అందరూ బాగుండాలనే ఉద్దేశంతో హెల్త్ క్యాంపును ఏర్పాటు చేయడం జరిగిందని



ఆయన అన్నారు, అలాగే సంఘం సభ్యుల కోసం అడగగానే హెల్త్ క్యాంపు ఏర్పాటుకు సహకరించిన అంకిత స్వచ్ఛంద సంస్థ రంగారెడ్డి కో ఆర్డినేటర్ కొల్లోజు బ్రహ్మం మరియు వారి సిబ్బందికి నారోజు కుమారస్వామి చారి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి బండోజు రవిచారి ప్రధాన కార్యదర్శి బండికట్ల వెంకటేశ్వర్లు, ముత్తోజు తిరుపతి చారి, పోలోజు శ్రీమన్నారాయణ, దత్తశ్రీ భరత్, కలకొండ శ్రీనివాస చారి మీడియా ఇన్చార్జ్ కుందనం రవి మరియు సంఘం యొక్క ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# జనతా ఫార్మ్ ల్యాండ్ యజమానిపై పిర్యాదు





**నారాయణఖేడ్,డిసెంబర్ 8(తరంగాలు):** నాగల్గిద్దా మండలంలోని కారముంగి వద్ద గల జనతా ఎస్టేట్ ఫార్మ్ ల్యాండ్ యజమానులు భాస్కర్ గుప్త అతని భార్య సుధారాణిలపై చర్యలు తీసుకోవాలంటూ బీదర్ కు చెందిన సతీష్ అనే వ్యక్తి ఖేడ్ ఆర్డీఓ అశోక్ చక్రవర్తి,డిఎస్పీ వెంకట్ రెడ్డిలకు పిర్యాదు చేశారు.కారముంగి వద్ద గల జనతా ఎస్టేట్ ఫార్మ్ ల్యాండ్,చందన గార్డెన్ లో 2021 సంవత్సరంలో గుంట భూమి రూ, 1,20,000ల చొప్పున 51గుంటల భూమి రూ 61,20,000లకు కొనుక్కున్నానని సతీష్ తెలిపారు.భూమి కొనడానికి ముందు రంగురంగుల బ్రోచర్లు చూపించి అందులో ఉన్నట్లుగానే భూమి అభివృద్ధి చేస్తామని, సిరిగంధం చెట్లు,పండ్ల మొక్కలు పెంచుతామని, కాటేజీలు నిర్మిస్తామని, స్విమ్మింగ్ పూల్, 60 ఫీట్ల రోడ్డు నిర్మిస్తామని, తిరిగి భూమి అమ్మాలనుకుంటే మేమే కొంటామని ఫార్మ్ ల్యాండ్ యాజమాన్యం తమకు చెప్పడంతో వారి మాటలు నమ్మి భూమిని కొనుక్కున్నామన్నారు. 3 ఏళ్ళు అవుతున్న భూమిలో ఎటువంటి అభివృద్ధి పనులు జరపకపోగా ప్రస్తుతం ఏడాది నుండి ఫోన్ చేసిన లిఫ్ట్ చెయ్యడంలేరు అన్నారు.రంగురంగుల బ్రోచర్లను చూపించి,అబద్దపు ప్రచారంతో మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు తెలిపారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా బి.ఆర్.ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవం

**తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరుకానున్న బి.ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు**



**శేరిలింగంపల్లి డిసెంబర్ 8(తరంగాలు):** తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కెసిఆర్ నవంబర్ 29 నుండి డిసెంబర్ 9 వరకు దీక్ష చేపట్టి అప్పటి కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి తెలంగాణ ఏర్పాటుకు మొదటి ప్రకటన చేయించుకొని దీక్ష విరమింప చేసిన రోజు కాబట్టి 9-12-2024 సోమవారం రోజున మధ్యాహ్నం 3: 30 నిమిషాలకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా భారత రాష్ట్ర సమితి కార్యాలయం దుండిగల్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ప్రారంభోత్సవ కార్యక్రమం, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం బి. ఆర్. ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ చేతుల మీదుగా జరుగుతుంది కావున ఉద్యమకారులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ హాజరై అనంతరము జరిగే సభను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము. మీ వివేకానంద నగర్ డివిజన్-122 కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు.

# మేమెంత శాతం ఉన్నామో మాకంత వాటా ఇవ్వాల్సిందే.



**భద్రాచలం: డిసెంబర్ 8(తరంగాలు):** రాష్ట్రంలో బీసీలు ఎంత శాతం ఉన్నారో మాకంత వాటా ఇవ్వాల్సిందేనని బీసీ సంఘం నాయకులు కడియం రామాచారి తాళ్ల రవికుమార్ బండ నాగేశ్వరరావు అనుకోజు నరసింహ చారి డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక గోల్డ్ స్మిత్ కాలనీలోని వీర బ్రహ్మంగారి కళ్యాణమండపంలో జరిగిన బిసి ఐక్యవేదిక సమావేశంలో (33 కులాల కన్వీనర్ల) వారు పాల్గొని మాట్లాడుతూ ఈ 75 సంవత్సరాలనుండి బీసీ లకు తీవ్రంగా అన్యాయం జరిగిందని ఇప్పుడు బీసీ లు చైతన్యం అయ్యారని వచ్చే ఎన్నికల్లో బిసిలకు రాజకీయ పార్టీలు సరియైన ప్రాధాన్యత ఇవ్వని పార్టీలు కనుమరుగయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. బీసీలకు 50 %రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే కేంద్రం ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ డబ్ల్యూ ఎస్ స్కీంను వెంటనే తొలిగిచాలని ధీనివల్ల బీసీ బిడ్డలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో బీసీ ఐక్యవేదిక బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ కమిటీ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులుబోలిశెట్టి రంగారావు, కోపనాటి శాంతారావు కొమ్మనాపల్లి రమణ

తరంగాలు Tharangalu Daily News Paper

# సంవత్సర కాలంలో ఏం సాధించారని విజయోత్సవాలు.





**-నియోజకవర్గ అభివృద్ధి పైన. గెలిచిన ఎమ్మెల్యేకు విజన్ లేదు పనుల పైన అవగాహన లేదు.**

**-నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.**

**నల్లబెల్లి.08 డిసెంబర్ (తరంగాలు):** నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ స్థలాన్ని పరిశీలించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.సంవత్సర కాలంలో ఏమి సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారు. నర్సంపేట నియోజకవర్గం, నల్లబెల్లి లో హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్" (ఉద్యానవన పంటల పరిశోధనా కేంద్రం) మంజూరుచేసి సంవత్సరం పూర్తి అయ్యింది అభివృద్ధికి ఒక్క అడుగుకు ముందుకు పడలేదుజీవో.నెం.31 విడుదల చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ఆనాటి ప్రభుత్వం.ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో.ఎమ్మెల్యే గా నేను కృషిచేసిన నల్లబెల్లి మండలం కన్నరావుపేట గ్రామంలోని 58 సర్వేలో నెంబర్లో సెంటర్ ఏర్పాటును సిద్ధంచేసిన.ఎందుకు నిర్లక్షం చేస్తున్నారు అభివృద్ధి పైన విజన్ లేదు,అవగాహన లేదు ఐదేండ్ల కృషి ఫలితమే నేడు నర్సంపేటలో ఉద్యానవన పంటల పరిశోదనా కేంద్రం వచ్చింది.మిర్చీతో పాటు, పసుపు, కాయగూరలు, మామిడి, జామ, నిమ్మ, అరటి, అంగూర, ద్రాక్ష వంటి పండ్లతోటలు, ఆయిల్ ఫామ్ లాంటి పంటలు పరిశోదన, సీడ్ తయారుకు ఈ సెంటర్ ద్వారా అవకాశం దొరికుతుంది. రాష్ట్రంలో పండే అన్ని పంటలు ఇక్కడ పరిశోదన చేసే వీలుంటుంది.గజ్వెల్ నియోజకవర్గం ములుగులోని కొండా లక్ష్మన్ బాపూజీ హార్టికల్చర్ యూనివర్సిటికి అనుసందానంగా నర్సంపేటలో రాష్ట్ర స్థాయి హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ను ఏర్పాటుకు ప్రయత్నం చేసినా.రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విదంగా నర్సంపేటలో పట్టుదలతో ఈ పరిశోదనా కేంద్రాన్ని తీసుకురావడం జరిగింది హార్టికల్చర్ రిసెర్చ్ సెంటర్ ఇక్కడ ఉండటం వల్ల హార్టికల్చర్ కళాశాల ఏర్పాటుకు అవకాశం ఉండబోతుంది.జీవో.నెం.31 ను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి0ది. నియోజకవర్గ అభివృద్ధి పైన గెలిచిన ఎమ్మెల్యేకు విజన్ లేదు , పనుల పైన అవగాహన లేదు.సంవత్సర కాలంలో ఏమి సాధించారని విజయోత్సవాలు చేస్తున్నారు.ఉత్సవాలంటే ఇవేనా అని ఈ వేదిక ద్వారా నేను మిమ్మల్ని అడుగుతున్నాను ఈ రకమైనటువంటి నిర్లక్ష్యం వహించే అటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇవాళ ఏం ముఖం పెట్టుకుని ఉత్సవాలు చేస్తున్నారు నల్లబెల్లి మండలంలో కానీ నర్సంపేట నియోజకవర్గం లో కానీ వరంగల్ జిల్లాలో కానీ ఇంతకంటే ప్రాధాన్యత పని ఇంకేం ఉన్నది ఒక్కనాడు అయిన గెలిచిన ఎమ్మెల్యే కానీ ఎంపీ గాని ఈ జిల్లా నుంచి ప్రాతినిథ్యం వహించే మంత్రిగాని ఒక్కనాడు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ఒక మాట కూడా ఇక్కడ చర్చలో మాట్లాడకపోవడం కనీసం జిల్లా సమీక్ష సమావేశాలు జరుగుతున్నాయా జిల్లాలో ఎలాంటి విద్యా సంస్థలు వచ్చినాయి ఏ దశలో ఉన్నాయి వాటిని పూర్తి చేయాల్సిన అవగాహన ఉన్నదా అసలు ఇటీవల కాలంలో గత రెండు నెలల కిందట వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి ఒక బహిరంగ లేఖ రాయడం జరిగింది మీరే సాక్ష్యం లేఖను కూడా మెయిల్ ద్వారా రిజిస్టర్ పోస్టు ద్వారా పంపించడం జరిగింది ఇవాళ హార్టికల్ రీసర్చ్ సెంటర్ కు సంబంధించి కొత్త వీసీ వచ్చారు రాజి రెడ్డి నేను వారితో కూడా మాట్లాడడం జరిగిందీ కొత్తగా విసి వచ్చారు ఈ మధ్య ల హార్టికల్ రీసర్చ్ సెంటర్ ల్యాండ్ ఉంది రైతులు ఇచ్చారు. మీకు ఒనర్ షిప్ వచ్చింది, ఇవాళ మీరు ధరణిలో కానీ వెబ్సైట్లో గాని ఇప్పుడు ఈ సర్వే నెంబర్ 58 కన్నారావుపేట రెవెన్యూ గ్రామ పరిధిలో నల్లబెల్లి మండలం లో 54 ఎకరాల స్థలాన్ని కొండా లక్ష్మణ్ హార్టిక్చరల్ యూనివర్సిటీ వాళ్ళు ఒనరు షిప్ తీసుకున్నారు1 సంవత్సరం నుండి ఈ కార్యక్రమం ముందుకు సాగడం లేదు మన ప్రాంతానికి ఇది రావడం అధికార పార్టీ వాళ్లకు ఇష్టం లేదా. ఇదేమైనా కష్టం అనిపిస్తుందా దీనిలో ఏమైనా తప్పులు ఉన్నాయా ప్రజల డిమాండ్ లేదా ఒకసారి ప్రజలందరూ ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది ఈరోజు ఎకరం స్థలం దొరకడానికే కష్టం. ప్రజా అవసరాలకు కోసం అలాంటిది అందరూ సహకరించి 54 ఎకరాల స్థలానికి హద్దులు పెట్టినారు ఇవాళ దీనికి సంబంధించి బిటి రోడ్డు కూడా మంజూరు చేయడం జరిగింది ఆ బిటి రోడ్డు కూడా పుణ్యాత్ములు కొత్తగా ప్రజల చేతుల నుండి గెలిచినటువంటి కాంగ్రెస్ వాళు రోడ్లను కూడా రద్దు చేసినారు మౌలిక వసతులు కల్పించే ప్రాథమిక లక్ష్యంలో భాగంగా రోడ్డుకు సంబంధించిన వివరాలు కూడా ఇచ్చినం రోడ్లను కూడా రద్దు చేసినారు ఇవాళ శనిగరం రోడ్డు నుండి రామతీర్థం రోడ్డు వరకు బిటి రోడ్డు మంజూరు చేసిన%శీ% వాటిని కూడా రద్దు చేసినారుఈ ప్రాంతం మొత్తం ట్రైబల్ ఏరియా ట్రైబల్ తో పాటు అనేక చిన్న చిన్న పల్లెలు చిన్న అంబులెన్సులు ఉన్నటువంటి వివిధ గ్రామాల్లో చాలా రోడ్లు ఇచ్చినం ఆ రోడ్లన్నీ రద్దు చేసినారు ఇవాళ వెనుకబడిన ప్రాంతమైనటువంటి బుచ్చిరెడ్డి పల్లె నుండి మూడు చెక్కలపల్లికి డాంబర్ రోడ్ ఇచ్చినం వాటిని రద్దు చేసినారు మూడు చెక్కల పల్లి నుండి కొండాపూర్ కి డాంబార్ రోడ్డు ఇచ్చినాం దానిని రద్దు చేసినారు ఇవాళ నల్లబెల్లి క్రాస్ నుండి పంతులపల్లి మీదుగా నాగరాజు పల్లి డాంబర్ రోడ్డు ఇచ్చినం దాన్ని రద్దు చేసినారు. నియోజకవర్గ ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ లు, మాజీ ఎంపీటీసీ లు, సర్పంచ్ లు క్లస్టర్ బాధ్యులు, వివిధ గ్రామాల అద్యక్షులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు..

## జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-నేమురి శంకర్ గౌడ్, జనసేన తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి**



**చెన్నూర్, డిసెంబర్ 08 (తరంగాలు)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి జనసేనాది నేత కొణిదెల పవన్ కళ్యాణ్ తెలంగాణా రాష్ట్రంలో సైతం ఎగరవేసే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ నేమురి శంకర్ గౌడ్ అన్నారు. ఈ సందర్బంగా ఆదివారం రోజున చెన్నూరు పట్టణంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరవగా, జనసేన రాష్ట్ర నాయకుడు సిద్ధూ స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. అనంతరం శంకర్ గౌడ్ పార్టీ దిశా నిర్దేశాలను కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని నియోజకవర్గ ఇంచార్జి మాయా రమేష్, ఉమ్మడి ఆదిలాబాద్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు ఆవుల సాగర్, నల్లతీగల మహేష్, అసది సురేష్, మజీద్, జగన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించవా..కటకటలే పాలే

**-ఎస్ఐ సురేష్**



**నర్సింహులపేట డిసెంబర్ 8 తరంగాలు** మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై మాలోతు సురేష్ హెచ్చరించారు. ఆదివారం మండల పరిధిలోని రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనం నడుపుతున్న కొంతమంది పై కేసు నమోదు చేసారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మద్యం మత్తులో ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగితే తమ కుటుంబసభ్యుల పరిస్థితి ఏమిటనే విషయాన్ని గుర్తుంచుకోవాలని కోరారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కోర్టులో హాజరు పరుస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రమేష్. ప్రవీణ్. సింగ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## వేములపల్లి మండలంలో మామపై కోడలి దాడి



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. వీల్‌చైర్‌లో ఉన్న వృద్ధుడైన మామపై కోడలు విచక్షణారహితంగా చెప్పుతో దాడి చేసింది. బాధితుడు ఆగ్రహించిన కోడలిని క్షమాపణలు కోరుతూ వేడుకున్నప్పటికీ, ఆమె తన దాడిని ఆపలేదు.ఈ ఘటన మానవత్వానికి మచ్చతెచ్చేలా నిలిచింది. స్థానికులు ఇది మానవ సంబంధాల వికృత రూపమని భావిస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ దాడి వెనుక ఉన్న కారణాలు వెలికి తీయాలని మరియు బాధితుడికి న్యాయం కల్పించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## విస్తృత స్థాయి సమావేశానికి వెళ్లిన మండల కాంగ్రెస్ నాయకులు



**జఫర్గడ్ డిసెంబర్ 8 (తరంగాలు):** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి మడికొండ లోని సత్య సాయి కన్వెన్షన్ హాల్ కు స్టేషన్ ఘనపూర్ మాజీ మార్కెట్ చేర్మెన్ అన్నీబోయిన బిక్షపతి మాజీ సర్పంచ్ కుల్ల మోహన్ రావు అద్వర్యంలో జాఫర్ గడ్ మండల కేంద్రం నుండి బయలు దేరిన నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ జిల్లా మరియు మండల నాయకులు.

## క్రీడలు మానసిక ఉత్సాహాన్ని కలిగిస్తాయి.

**-జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన తొర్రూర్ ఎస్సై ఉపేందర్**



**తొర్రూర్ డిసెంబర్ 8 తరంగాలు** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలో ని అరిపిరాల గ్రామంలోని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ను తొర్రూర్ స్థానిక ఎస్సై ఉపేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ బ్యాటింగ్ చేసి క్రికెట్ పోటీలను ప్రారంభించారు. అనంతరం ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ... యువత విద్యతో పాటు క్రీడా రంగంలో మంచి నైపుణ్యత పొంది క్రీడా రంగంలో కూడా రాణించాలి అని అన్నారు. గ్రామీణ ప్రాంత క్రీడలు ప్రతి ఒక్క క్రీడాకారులు చక్కటి ప్రదర్శన ఇచ్చి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మీ ప్రదర్శనలు ఉండాలి అని, భవిష్యత్తులో ఇలా క్రీడా రంగంలో అత్యున్నత స్థాయికి ఎదిగి మీ మండలానికి మీ గ్రామానికి మీ ప్రాంతానికి కూడా మంచి పేరు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమే , ఓడిపోయినా నిరుత్సాహం పడకూడదు అలాగే గెలిచాము అని గర్వపడవద్దు అంటూ స్నేహపూర్వకంగా క్రీడలను ఆడాలి. ఓడిపోయినా ఓటమి విజయానికి నాందిగా భావించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్, రావుల కిషన్ రెడ్డి, గద్దల పరుశురాం, వెంకటేష్, అరుణ్,శ్రావణ్,మహేష్, ప్రశాంత్, మధు, శివ క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు

## భగవద్గీత కంఠస్థ పోటీలు ఘనంగా నిర్వహణ



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో భగవద్గీత కంఠస్థ పోటీలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ విభాగ ప్రముఖుడు గంజి సుధాకర్, మాతృశక్తి జిల్లా సంయోజక నీలివారెడ్డి, జిల్లా సత్సంగ ప్రముఖ్ రాపర్తి శ్రీనివాస్, జిల్లా సహ కోశాధికారి తల్లం వెంకన్న, మిర్యాలగూడ నగర ఉపాధ్యక్షుడు పోల యాదయ్య, నగర సత్సంగ ప్రముఖుడు గిరి, షాపూర్ సత్సంగ ప్రముఖురాలు కాత్యాయనీ తదితరులు హాజరయ్యారు.ఈ పోటీల్లో చిన్నారులు మరియు పెద్దలు సహా 50 మందికి పైగా పాల్గొని భగవద్గీత శ్లోకాలను కంఠస్థ చేసి ప్రతిభ ప్రదర్శించారు. ముఖ్య అతిథులు చిన్నారులను అభినందిస్తూ, భగవద్గీత పఠనం ద్వారా జీవనమూల్యాలు అలవాటు చేసుకోవాలని సూచించారు.కార్యక్రమం విజయవంతం చేసిన అన్ని భాగస్వాములకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏకలవ్య పాఠశాలలు,తండాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి..

**-బంజారా ఉద్యోగుల సంఘం వినతి పత్రం**



**మిర్యాలగూడ ఆర్సీ,డిసెంబర్ 8(తరంగాలు):** మిర్యాలగూడ, నాగార్జున సాగర్ నియోజకవర్గాలలో గిరిజన విద్యాభివృద్ధి కోసం ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయడం, అలాగే గిరిజన మారుమూల తండాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని బంజారా ఉద్యోగుల సంఘం కోరింది. ఈ అంశంపై ఆదివారం కొండ్రపోల్ లో కేంద్ర ఏకలవ్య గురుకుల ఆదర్శ పాఠశాలలు ఏర్పాటు కమిటీ సభ్యులు, తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ ప్రిన్సిపాల్ సెక్రటరీ ఆడవత్ శరత్ నాయక్‌కు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరత్ నాయక్ మాట్లాడుతూ,గిరిజన జనాభా అత్యధికంగా ఉన్న నియోజకవర్గాల్లో అక్షరాస్యత పెంచేందుకు ఆదర్శ ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయడం అత్యవసరమని అన్నారు. ఇంకా, మారుమూల తండాలు, అవసాల అభివృద్ధికి కనీస సౌకర్యాలు అందించేందుకు ప్రత్యేక నిధులు కేటాయించాలి అని ఆయన సూచించారు.వినతి పత్రం సమర్పించిన వారిలో బంజారా ఉద్యోగుల సంఘం నాయకులు మక్ల, జైత్రం నాయక్, దీరవత్ మోహన్ నాయక్, సైద నాయక్, జామ్ల నాయక్, కౌన్సిలర్ రవి నాయక్, శశిధర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజినెస్

# శ్రీమంతులు అడ్డాగా భారత్

**-185 మందితో ప్రపంచ జాబితాలో మూడో స్థానం**
**-2024లో 905 బిలియన్ డాలర్లకు సంపద**



శ్రీమంతులు అడ్డాగా భారత్ మారిపోతున్నది. ప్రతియేటా దేశవ్యాప్తంగా బిలియనీర్లు గణనీయంగా పెరుగుతున్నారు. ప్రస్తుత సంవత్సరానికిగాను భారత్‌లో 185 మంది అగర్భ శ్రీమంతులు ఉన్నట్లు యూబీఎస్ తన నివేదికలో వెల్లడించింది. అంతక్రితం ఏడాదితో పోలిస్తే సంపన్నవర్గాలు 21 శాతం మంది పెరిగారని, వీరి మొత్తం సంపద 905.6 బిలియన్ డాలర్లు లేదా రూ.75.19 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నదని పేర్కొంది. నికరంగా వీరి సంపద 42 శాతం ఎగబాకిందని తెలిపింది. ప్రపంచ దేశాల శ్రీమంతుల జాబితాలో భారత్ మూడో స్థానంలో ఉన్నదని వెల్లడించింది. 835 మందితో అమెరికా తొలిస్థానంలో నిలువగా, ఆ తర్వాతి స్థానంలో చైనా 427 మంది ఉన్నట్లు యూబీఎస్ తన తాజా బిలియనీర్ల నివేదికలో తెలిపింది. ప్రస్తుత సంవత్సరంలో కొత్తగా 32 మంది బిలియనీర్ల జాబితాలోకి చేరారని తెలిపింది. 2015 నుంచి శ్రీమంతుల సంఖ్య 123 శాతం చొప్పున పెరగడం విశేషం. కుటుంబ వ్యాపారాలు వారీ సంపద పెరగడానికి కీలక పాత్ర పోషించిందని, ముఖ్యంగా భారత్‌లో ఇంచుమించు అన్ని వ్యాపారాల్లో కుటుంబ బిజినెస్‌లు అధికంగా ఉన్నాయని వెల్లడించింది.

### చైనాలో తగ్గుముఖం

అగ్రగామి దేశాలైన అమెరికా, భారత్‌లో బిలియనీర్లు పెరుగుతుండగా, అదే చైనాలో మాత్రం తగ్గుముఖం పడుతున్నారు. చైనాలో కుబేరుల సంఖ్య 93 మంది తగ్గారని నివేదిక పేర్కొంది. మొత్తం సంపద 1.8 ట్రిలియన్ డాలర్ల నుంచి 1.4 ట్రిలియన్ డాలర్లకు పడిపోయింది. కానీ, అమెరికాలో బిలియనీర్ల సంపద 4.6 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.8 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. మరోవైపు, 2015లో అంతర్జాతీయంగా 1,757 మంది బిలియనీర్లు ఉండగా, ప్రస్తుతం వీరి సంఖ్య 2,682కి చేరుకున్నారు. మొత్తంగా వీరి సంపద 6.3 ట్రిలియన్ డాలర్ల నుంచి 14 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. 2015 నుంచి 2020 వరకు బిలియనీర్ల సంపద 10 శాతం పెరగగా, 2020 నుంచి ఒక్క శాతానికి పరిమితమైందని తెలిపింది. గడిచిన పదేండ్లలో టెక్ బిలియనీర్లు భారీగా సంపదను సృష్టించారని, 2015లో 788.9 బిలియన్ డాలర్లుగా ఉన్న వీరి సంపద, 2024 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నది. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు, ఫిన్‌టెక్, 3డీ ప్రింటింగ్, రోబోటిక్స్ వంటి విభాగాలు దూసుకుపోవడం వీరికి కలిసొచ్చింది. అలాగే పారిశ్రామికవేత్తల సంపద కూడా 480.4 బిలియన్ డాలర్ల నుంచి 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుకోగా, రియల్ ఎస్టేట్‌కు చెందిన కుబేరుల సంపద కూడా 534 బిలియన్ డాలర్ల నుంచి 692.3 బిలియన్ డాలర్లకు చేరింది.

# వొడాఫోన్ ఐడియా అన్‌లిమిటెడ్ డేటా

**- రూ.365 పైబడిన రీచార్జ్‌తో ఉచితం**




న్యూఢిల్లీ : ప్రయివేటు టెల్కో వొడాఫోన్ ఐడియా (విఐ) సరికొత్త ఆఫర్ 'సూపర్ హీరో ప్రీపెయిడ్'ను అందుబాటులోకి తెచ్చినట్లు ప్రకటించింది. ఈ ప్లాన్‌తో అర్ధరాత్రి 12 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉచిత అపరిమిత డేటా పొందవచ్చని వెల్లడించింది. ప్రస్తుతం రాత్రి 12 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ఉచిత డేటా ఇస్తోంది. ఎంపిక చేసిన సర్కిళ్లలో ఇకపై మరో ఆరు గంటల పాటు అదనంగా ఈ ప్లాన్ అందుబాటులోకి తెస్తోన్నట్లు వెల్లడించింది. రోజువారీ 2జిబి లేదా అంతకంటే ఎక్కువ మొత్తం డేటా కలిగిన ప్లాన్‌తో రీఛార్జి చేసుకున్న వారికి సూపర్ హీరో ప్రీపెయిడ్ ప్లాన్ ప్రయోజనాలను అందిస్తోన్నట్లు పేర్కొంది. అదే విధంగా రూ.365పైబడి రీఛార్జి చేసుకున్న వారికి ఈ ఆఫర్ వర్తిస్తుందని తెలిపింది.

# ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్‌లో 'అమితాబ్ ఎఐ' సేవలు



కృత్రిమ మేధా (ఎఐ) సాయంతో తమ ఖాతాదారులకు మరింత మెరుగైన సేవలను అందించాలని నిర్ణయించామని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ వెల్లడించింది. తమ బ్యాంక్ శాఖల్లో ఎఐ పవర్డ్ హోలో గ్రాఫిక్ డిజిటల్ అవతార్‌ను ప్రవేశ పెట్టినట్లు తెలిపింది. తొలుత ముంబయిలోని ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ జుహు శాఖలో ఈ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ రూపంతో ఇది హోలోగ్రామ్ లాగా కనిపించి వినియోగదారులకు సాయం అందించనుందని పేర్కొంది. బ్యాంకులో ఉండే హోలోగ్రాఫిక్ ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (హెచ్ఎక్స్ఆర్) పరికరం సాయంతో డిజిటల్ అవతార్‌తో నేరుగా సంభాషించొచ్చని పేర్కొంది. దీని ద్వారా బ్యాంక్ సేవలు, ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం పొందవచ్చని.. త్వరలోనే మరిన్ని శాఖల్లో ఈ ఎఐ సేవలను అందుబాటులోకి తేనున్నట్లు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్ బిజినెస్ ఎక్సలెన్స్ అండ్ కార్పొరేట్ స్ట్రాటజీ హెడ్ శ్రీపాద్ షెండే తెలిపారు.

# అండర్-19 ఆసియా కప్ ఫైనల్ యువ భారత్ ఓటమి..




అండర్-19 ఆసియా కప్ ఫైనల్‌లో టీమిండియా టైటిల్ పోరాటం మరోసారి తడబడింది. ఫైనల్‌లో టీమిండియాను ఓడించి వరుసగా రెండోసారి బంగ్లాదేశ్ రెండోసారి టైటిల్‌ను నెగ్గింది. దుబాయ్ వేదికగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్ 59 పరుగుల తేడాతో భారత్ ఘన విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ రిజాన్ హుస్సేన్ 47 పరుగుల ఇన్నింగ్స్‌తో 49.1 ఓవర్లలో 10 వికెట్లకు 198 పరుగులు చేసింది. దీంతో భారత జట్టు కేవలం 139 పరుగులు చేసి 35.2 ఓవర్లలో ఆలౌట్ అయింది. అండర్-19 ఆసియా కప్ టైటిల్‌ను బంగ్లాదేశ్ వరుసగా రెండోసారి గెలుచుకుంది. అంతకుముందు, గత ఏడాది యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖాూజు%)ని 195 పరుగుల తేడాతో ఓడించింది. అండర్-19 ఆసియా కప్ 11వ సీజన్ కాగా.. ఈ టోర్నీలో భారత జట్టు ఎనిమిది సార్లు టైటిల్‌ను నెగ్గింది. 2023లో జరిగిన అండర్-19 ఆసియా కప్ సెమీ-ఫైనల్స్‌లో బంగ్లాదేశ్ చేతిలో భారత్ నాలుగు వికెట్ల తేడాతో ఓటమిపాలైన విషయం తెలిసిందే ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లా జట్టు 49.1 ఓవర్లలో 198 పరుగులు చేసింది. ఇక 199 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియా 139 పరుగులకు పరిమితమైంది. మ్యాచ్ ఆసాంతం యువ టీమిండియా ఎక్కడా మ్యాచ్‌పై పట్టుబిగించిన పరిస్థితి కనిపించలేదు. క్రమం తప్పకుండా వికెట్లు పడుతూ వచ్చాయి. టీమిండియా ఇన్నింగ్స్‌లో కెప్టెన్ మహ్మద్ అమాన్ చేసిన 26 పరుగులే అత్యధికం. చివరలో హార్దిక్ రాజ్ 24 పరుగులు చేయడంతో టీమిండియా ఆ స్కోరైన చేయగలిగింది. కేపీ కార్తికేయ 21, ఆంద్రీ సిద్ధార్థ్ 20 పరుగులు చేశారు. ఇక ఐపీఎల్ స్టార్ వైభవ్ సూర్యవంశీ 9 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఆయుష్ ఒక పరుగు మాత్రమే తీశాడు. భారత జట్టులోని స్పెషలిస్ట్ బ్యాటర్ ఎవరూ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడలేకపోయారు. టీమిండియా మొదటి ఐదు ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 24 పరుగులు చేసింది.

## స్పోర్ట్స్

# మా పెళ్లికి రండి..! సచిన్‌ను ఆహ్వానించిన పీవీ సింధు జంట..



భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కబోతోంది. ఈ నెలలో ఆమె హైదరాబాద్‌లో నివసించే వెంకట దత్త సాయితో ఏడు అడుగులు వేయబోతున్నది. 22న ఉదయపూర్‌లోని లేక్స్ నగరంలో వివాహం జరుగనున్నది. ఈ క్రమంలో ఆదివారం కాబోయే భర్తతో కలిసి భారత దిగ్గజ బ్యాట్స్‌మెన్ సచిన్ టెండూల్కర్‌ను కలిసింది. సింధు, వెంకట దత్త సాయి జోడీ లెజెండరీ ప్లేయర్‌ను తమ పెళ్లికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సచిన్ సోషల్ మీడియా వేదికగా ఫొటోను షేర్ చేశారు. త్వరలోనే వైవాహిక జీవితంలో అడుగుపెడుతున్న జంటకు వారిద్దరికీ శుభాకాంక్షలు తెలిపారు. పెళ్లికి రావాలని ఆహ్వానించినందుకు ధన్యవాదాలు తెలిపాడు. ఇద్దరూ జీవితాంతం అద్భుతమైన జ్ఞాపకాలతో ఆనందంగా ఉండాలని సచిన్ ఆకాంక్షించారు.డబుల్ ఒలింపిక్ పతక విజేత, బ్యాడ్మింటన్ స్టార్ అయిన పీవీ సింధు పోసెడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయిని వివాహం చేసుకోనున్నది. డిసెంబర్ 20 నుంచి వివాహ వేడుకలు మొదలవనున్నాయి. 22న ఉదయ్‌పూర్‌లో వివాహం జరుగనున్నది. రెండు కుటుంబాలు 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ నిర్వహించనున్నారు. రెండు కుటుంబాలకు మధ్య పరిచయం ఉండగా.. నెలరోజుల కిందట వివాహం నిశ్చయించారు. జనవరి నుంచి మళ్లీ పీవీ సింధు షెడ్యూల్ బిజీ ఉండనుండగా.. పెళ్లికి సాధ్యమయ్యే విండో ఇది మాత్రమేనని ఆమె తండ్రి పీవీ రమణ పేర్కొన్నారు. వచ్చే సీజన్‌కు ప్రాధాన్యతత నేపథ్యంలో సింధు తన శిక్షణను త్వరలో మొదలుపడుతుదని చెప్పారు.

# ఇంగ్లండ్‌దే టెస్టు సిరీస్



న్యూజిలాండ్ పర్యటనలో ఉన్న ఇంగ్లండ్ క్రికెట్ జట్టు వరుస విజయాలతో టెస్టు సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. వెల్లింగ్టన్ వేదికగా ఆదివారం ముగిసిన రెండో టెస్టులో బెన్ స్టోక్స్ సేన 323 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఆతిథ్య జట్టు ఎదుట 583 పరుగుల కొండంత లక్ష్యాన్ని నిలపగా.. కివీస్ 54.2 ఓవర్లలో 259 పరుగులకే కుప్పకూలింది. టామ్ బ్లండెల్ (115), నాథన్ స్మిత్ (42) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. అంతకుముందు ఓవర్ నైట్ స్కోరు 378/5తో మూడో రోజు బ్యాటింగ్‌కు వచ్చిన ఇంగ్లీష్ జట్టు.. రెండో ఇన్నింగ్స్‌లో 427/6 పరుగుల వద్ద డిక్లేర్డ్ చేసింది. రికార్డుల వీరుడు జో రూట్ (106) మరో శతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. బౌలింగ్‌లో స్టోక్స్ (3/5), వోక్స్ (2/20), కార్స్ (2/53) రాణించారు.




## స్టన్నింగ్‌గా విజయ్ సేతుపతి విడుదల పార్ట్ 2 ట్రైలర్

కోలీవుడ్ డైరెక్టర్ వెట్రిమారన్ -విజయ్ సేతుపతి వస్తోన్న సీక్వెల్ ప్రాజెక్ట్ విడుదల పార్ట్ 2 . సూరి మరో ప్రధాన పాత్రలో నటిస్తోన్న ఈ సీక్వెల్‌లో మంజు వారియర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు మేకర్స్. ప్రాంతం, జాతి, భాష అని జనాల్ని ఒకటిగా చేసే పని నేను మొదలుపెట్టినప్పుడు ఏర్పాటు చేసిన ఈ కులం, మతం, వేర్పాటు వాదం దేనితోను మీరు రాజకీయం చేయలేకపోయారు. అప్పుడు మొదలైందీ భయం అంటూ షురూ అయిన ట్రైలర్ హింస మా భాష కాదు.. కానీ ఆ భాష కూడా మాకు మాట్లాడం వచ్చనే డైలాగ్స్ వెనుక బడిన ప్రజల కోసం పోరాడే పెరుమాళ్ స్టోరీ నేపథ్యంలో సినిమా సీరియస్ ట్రాక్‌తో ఉండబోతున్నట్టు హింట్ ఇచ్చేసింది. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని డిసెంబర్ 20న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. ఈ ఫ్రాంఛైజీలో విజయ్ సేతుపతి గిరిజనులకు అండగా నిలిచే పెరుమాళ్ వాథియార్ పాత్రలో నటిస్తున్నాడు విజయ్ సేతుపతి. మక్కల్ సెల్వన్‌కు జోడీగా మంజువారియర్ నటిస్తోంది. అడవి బిడ్డలైన గిరిజనులకు, పోలీసులకు మధ్య నడిచే పోరాటం నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతోంది.

## ఐటమ్‌సాంగ్స్ ఇక చేయను

కిస్సిక్' అంటూ 'పుష్ప2'లో శ్రీలీల చేసిన సందడి అంతా ఇంతాకాదు. తనందులో చేసింది ఓ పాటే అయినా.. హీరోయిన్‌కి వచ్చినంత పేరొచ్చింది. అయితే.. ఫిల్మ్ వర్గాల సమాచారం ప్రకారం శ్రీలీల కెరీర్‌లో తొలి ఐటమ్ సాంగ్.. చివరి ఐటమ్ సాంగ్ కూడా 'కిస్సిక్' సాంగేనట. ఇక జీవితంలో తను ఐటమ్ నంబర్ చేయదని తెలుస్తున్నది. నిజానికి చిరంజీవి 'విశ్వంభర'లో కూడా ఓ ఐటమ్ సాంగ్‌కి శ్రీలీలను అడిగారు ఆ ఆఫర్‌ని తను సున్నితంగా తిరస్కరించిందని ఫిల్మ్‌వర్గాల భోగట్టా. అయితే.. 'పుష్ప2'కు ఉన్న క్రేజ్‌ని దృష్టిలో పెట్టుకొని, తొలి పార్ట్‌లో సమంత ఐటమ్‌సాంగ్ చేసింది కాబట్టి, మలి పార్ట్‌లో తాను చేయడం సబబేనని భావించి ఈ పాటను శ్రీలీల అంగీకరించిందని తెలుస్తున్నది. రీసెంట్‌గా ఇలాంటి ఆఫర్లు ఎన్ని వస్తున్నా.. ఎంత పారితోషికాన్ని ఆఫర్ చేస్తున్నా శ్రీలీల మాత్రం కేర్ చేయడం లేదట. 'చేస్తే హీరోయిన్‌గానే చేస్తా.. లేకపోతే ఖాళీగా ఉంటా.. అంతేకానీ.. ఐటమ్ సాంగ్స్ మాత్రం చేయను' అని ఖరాకండీగా చెప్పేస్తున్నదట. ఈ నెల 25న నితిన్‌కు జోడీగా ఆమె నటించిన 'రాబిన్‌హుడ్' సినిమా విడుదల కానుంది. అంతేకాక, తమిళంలో శివకార్తికేయన్‌తో కూడా ఓ సినిమా చేస్తున్నది శ్రీలీల.



## ఇక ఆ ఆడియన్స్ వైపే నాని ఫోకస్..!



తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటికే ఓ మాస్ రాజా ఉన్నాడు.. మాస్ హీరోలు ఎంత మంది ఉన్నా మాస్ రాజా అంటే మాత్రం వెంటనే గుర్తుకొచ్చేది హీరో రవితేజనే. ఇప్పుడా బిరుదు కోసం సీరియస్‌గా పోటీ పడుతున్నాడు నేచురల్ స్టార్ నాని. పోటీ పడటం కాదు.. వీలైనంత త్వరలో ఆ చైర్ చేజిక్కించుకోవాలని చూస్తున్నాడు. ఇంత అర్జంట్‌గా నాని మాస్‌పై ఫోకస్ చేయడానికి కారణమేంటి..?నాని మంచి ఫామ్‌లో కొనసాగుతున్నాడు. 2017 తర్వాత నానికి 2023 బాగా కలిసొచ్చింది. మొదట్లో దసరా, చివర్లో హాయ్ నాన్నతో దాదాపు 170 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేసారు ఈ హీరో. ఇదే దూకుడు 2024లో కొనసాగించారు. మొన్నొచ్చిన సరిపోదా శనివారం కూడా మంచి వసూళ్లు సాధించింది. నాని కెరీర్‌లో దసరా తర్వాత రెండో రూ. 100 కోట్ల సినిమాగా నిలిచింది. దసరా తర్వాత హాయ్ నాన్న అంటూ క్లాస్ సినిమా చేసారు కానీ.. సరిపోదా శనివారం తర్వాత నాని ఆలోచనలన్నీ మాస్ వైపే వెళ్ళిపోతున్నాయి. ప్రస్తుతం హిట్ 3 పూర్తిగా మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్. సినిమా ఎలా ఉండబోతుందో టీజర్ చూస్తుంటేనే అర్థమైపోతుంది. దీని తర్వాత మరింత వయెలెంట్ సినిమా చేయబోతున్నారు నాని.శ్రీకాంత్ ఓదెలతో నాని చేయబోయే పారడైజ్ రూత్‌లెస్ మాస్ సినిమా. ఇందులో నాని క్యారెక్టర్ కూడా అలాగే ఉండబోతుంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో ఓ యాక్షన్ సినిమా ఉండబోతుంది. ఇలా నాని కమిటైన అన్ని సినిమాలు ఫుల్ మాస్ ఎంటర్‌టైనర్లే. మొత్తానికి రాబోయే రెండేళ్లు నానిలో కేవలం మాస్‌ను మాత్రమే చూడబోతున్నామన్నమాట



## ఓటీటీలో నరుడి బ్రతుకు నటనకు సూపర్ రెస్పాన్స్

శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న, శృతి జయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వీవీఏ రాఘవ్, దయానంద్ రెడ్డి లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం 'నరుడి బ్రతుకు నటన' రిషికేశ్వర్ యోగి దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం అక్టోబర్ చివరి వారంలో థియేటర్లలో విడుదలైంది. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో థియేటర్లలో ప్రేక్షకులను ఇంప్రెస్ చేసిన ఈ మూవీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఈ మూవీ పాపులర్ తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫాం ఆహాతోపాటు అమెజాన్ ప్రైం వీడియోలో స్ట్రీమింగ్ అవుతోంది. కాగా డిజిటల్ ప్లాట్‌ఫాంలలోనూ సూపర్ రెస్పాన్స్ రాబట్టుకుంటోంది. ఇంటెన్స్, యాక్షన్, సస్పెన్స్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ప్రేక్షకులను ఎంగేజ్ చేస్తూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది నరుడి బ్రతుకు నటన. ఇంకేంటి మీరు కొత్తదనంతో కూడిన కథలను ఇష్టపడే ప్రేక్షకులైతే సినిమాపై ఓ లుక్కేయండి మరి. ఈ చిత్రాన్ని టాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ 'పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ పై టీజీ విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డాక్టర్ సింధు రెడ్డి సంయుక్తంగా తెరకెక్కించారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**